విశాలాంధ్ర చందా వివరాలు

		ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు.	4-70	5-00
3 నెలలకు		14-10	15-00
6 నెలలకు		28-20	30-00
సంవత్సరమునకు		56-40	60-00

దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 20 పైసలు

VISALAANDHRA Phone No. 75301
ఉదయం
★ ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

703783

సంపుటి 21 సంచిక 280
విజయవాడ 6-1-72 గురువారం
6 పేజీలు 15 పై.



ఆకర్షణీయమైన
బొట్టుకు
కమల్ కుంకుమ
కళ్ళ భద్రతకు
కమల్ కాటుక

ఉత్పత్తిదార్లు : కమల్ ప్రాడక్ట్సు, ముక్తబాగ్, బొంబాయి-64



పాక్ కసాయి కృత్యాలకు ప్రత్యక్ష నిదర్శనం: బలవంతంగా ఎత్తుకపోయిన యువతుల కపాలాలు ఖుల్నా సమీపంలో బయటబడినాయి.

ముజిబ్ విడుదలలో జాప్యం చేస్తే తీవ్ర పరిణామాలు

భుట్టోకు బంగ్లాదేశ్ ప్రధాని తాజుద్దీన్ తీవ్ర హెచ్చరిక

ఢాకా, జనవరి 5

బంగ్లా బంధు షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను విడుదలచేసే విషయంలో ఎలాంటి కుతంత్రానికీ పాల్పడవద్దని వెంటనే ముజిబ్‌ను విడుదల చేయాలని, లేకుంటే తీవ్రపరిణామాలు తప్పవని బంగ్లాదేశ్ ప్రధాని తాజుద్దీన్ అహ్మద్ పాక్ అధ్యక్షులు భుట్టోను హెచ్చరించారు.

బంగ్లాదేశ్ ఏకైక నాయకుడిని బందీగా పట్టుకోవడం పట్ల ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ యిందులో ఏదో ఒక అగ్రరాజ్యం హస్తం వుండవచ్చుననే అనుమానాన్ని వ్యక్తం చేశారు.

బంగ్లాబంధును విడుదల చేయడంలో ఉద్దేశపూర్వకంగానే పాక్ పాలకులు అవలంబిస్తున్న జాప్యం, వారికే తీవ్ర పరిణామాలు తెచ్చిపెట్టగలదని ఆయన హెచ్చరించారు.

విద్యార్థులు ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

సార్వభౌమాధిపత్యంగల ఒక స్వేచ్ఛా దేశపు జాతిపితను నిర్బంధించే హక్కు పాకిస్తాన్‌కు లేదు. గౌరవ ప్రతిష్ఠలతో మనుగడ సాగించాలని పాకిస్తాన్ కోరుకుంటున్నట్లయితే వెంటనే బంగ్లా బంధును విడుదల చేసి, ఆయన తన ప్రజల వద్దకు సురక్షితంగా చేరే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది అని తాజుద్దీన్ హెచ్చరించారు.

ముజిబ్‌ను విడుదల చేసిన తక్షణమే ఆయన్ని స్వదేశానికి తీసుక వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం అని ఆయనచెప్పారు.

ప్రజలకు హెచ్చరిక

భుట్టో ప్రకటనప్రకారం ముజిబుర్ విడుదల కాబోతున్నారనే వార్తకి ఆనందోత్సాహాలతో కొట్టుకపోవడం కాదని, జాగ్రత్తగా వుండాలని ప్రజలను తాజుద్దీన్ హెచ్చరించారు. భుట్టో చెప్పిన యీ వార్త వెనక మన జాతీయ స్వాతంత్ర్యానికి హాని కల్గించేందుకు అంతర్జాతీయంగా పన్నిన కుట్ర ఉండవచ్చని తాను అనుమానిస్తున్నానని ఆయన చెప్పారు.

ప్రస్తుతం పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఉన్న ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని గందరగోళ పర్చేందుకు అంతర్జాతీయ కుట్రతో భుట్టో ఈ ప్రకటనలు చేస్తున్నాడేమో తనకు అనుమానంగా ఉందని బంగ్లాదేశ్ స్టూడెంట్సులీగ్ సభలో ఆయన చెప్పారు.

స్టూడెంట్స్ లీగ్ అవామీలీగ్‌కు అనుబంధించబడిన విద్యార్థుల సంఘం.

సప్తమ నౌకాదళం పప్పులెందుకు ఉడకలేదు?

న్యూఢిల్లీ, జనవరి 3

బంగాళాఖాతంలో ప్రవేశించి మనను బెదిరించిన అమెరికా సప్తమ నౌకాదళం ఎందుకు తోకముడుచుకున్నది? ఈ దళం దాదాపు 40కోట్ల డాలర్లు అనగా సుమారు రు. 300 కోట్ల వ్యయంతో నిర్మించబడింది.

ఇందుకు బలమైన కారణం లేకుండా వుంటుందా? వుంది, అందుకే సప్తమ నౌకాదళం తోక ముడుచుకుంది.

సోవియట్ నౌకాదళంలో 380 అణుచోదిత జలాంతర్గాములు 400 మిస్సైల్ వాహక డిస్ట్రాయర్లు. రెండు హెలికాప్టర్ల వాహక నౌకలు, రాడార్ యుక్తమైన 10 పెద్ద యుద్ధ నౌకలు వున్నాయి. ఇక్కడ కావలసింది ప్రధానంగా నౌకల సంఖ్యకాదు. యుద్ధంలో కావలసింది దాడిచేసేశక్తి.

దీనిని పరిశీలిద్దాం. అమెరికా యుద్ధ నౌకలు రెండు వేల మైళ్ళ దూరంలో గల లక్ష్యాలపై గురి తప్పకుండా దాడిచేసే శక్తి గలిగి వున్నాయి. సోవియట్ నౌకలు పదివేల మైళ్ళ దూరంలో గల లక్ష్యాలపై గురి తప్పకుండా దాడి చేయగలుగుతాయి. అమెరికా నౌకలకన్నా సోవియట్ నౌకల పోరాట పటిమ ఎనిమిది రెట్లు ఎక్కువ. అదీ అసలు కిటుకు.

గుప్పియార్థీ ఇసామాబాద్ రాక

న్యూఢిల్లీ, జనవరి 5

ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధి విట్టోరియో విన్స్ పియర్ గుప్పియార్థీ న్యూఢిల్లీనుండి ఇస్లామాబాద్‌కు నేడు బయలుదేరినట్లు పాక్ రేడియో తెలియజేసింది.

ఇస్లామాబాద్ విమానాశ్రయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారత్ పాక్ యుద్ధ ఫలితంగా ఏర్పడిన మానవతా సమస్యల పరిశీలనకై తానిక్కడికి వచ్చానని తెలియజేశారు.

భారత్-బంగ్లాదేశ్ నాయకులతో జరిపిన చర్చలు తనకు సంతృప్తిని కలిగించాయని అన్నారు.

ఢిల్లీనుండి ఐ. రా. స విమానంలో ఆయన ఇక్కడికి వచ్చారు. తన కార్యక్రమానికి సంబంధించి అవసరమైతే తిరిగి ఢిల్లీగాని, జెనీవాగాని వెళ్ళగలనని విలేకరుల ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

మరొక్కసారి మాత్రం చర్చించి ముజిబ్ విడుదల

ఐ.రా.స లో పాక్ ప్రతినిధి ఆగాషాహి వెల్లడి

ఐక్యరాజ్యసమితి, జనవరి 5

మరొక్కసారి భుట్టో-ముజిబుర్ సంభాషణలు జరిగిన తరువాత ముజిబుర్‌కు, ఆయన అభీష్టంమేరకు ఎక్కడికేనా వెళ్ళడానికి స్వేచ్ఛ ఇవ్వబడుతుందని ఐ. రా. స. లోని పాక్ ప్రతినిధి ఆగాషాహి ఇక్కడ చెప్పారు.

ఈ మేరకు తనకు తన ప్రభుత్వంనుండి సమాచారం అందిందని ఆయన పత్రికల వారికి చెప్పారు.

ఆయన ఐ. రా. స. కొత్త ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డ్‌హీమ్‌తో భేటీ జరిపేందుకు వచ్చారు. "తూర్పు బెంగాల్‌లోని మైనారిటీల సమస్య, రెడ్‌క్రాస్ సరఫరాలను గురించి వాల్డ్‌హీమ్‌తో చర్చిస్తా"నన్నారు.

నల్గొండలో రామిరెడ్డి మృతదేహం పోస్టుమార్టం

హైదరాబాద్, జనవరి 5

నిన్న ఉదయం కస్తాలగ్రామంలో హత్య చేయబడిన శ్రీ దుబ్బాక రామిరెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు నిన్నరాత్రి నల్గొండ తీసుకొచ్చారు.

భౌతిక కాయాన్ని నల్గొండకు తెచ్చేందుకై పోలీసులు ఎటువంటి ప్రయత్నాలు చేయలేదు. సహజంగా ఆలస్యం జరిగితే మృతదేహంపై గాయాలు స్పష్టంగా గుర్తించలేరు. బహుశా ఆలస్యంలో యిదే కారణం కావచ్చు.

కమ్యూనిస్టుపార్టీ నాయకులు జీపును పంపించి మృతదేహాన్ని తెప్పించారు. నల్గొండలో యీరోజు పోస్టుమార్టం జరిగింది.

తరువాత మృతదేహాన్ని కస్తాల గ్రామానికి తిరిగి తీసుకెళ్ళారు. తమను విడిచిపెట్టి పోయినా తమ ప్రియతమ నాయకునికి తుది జోహార్లర్పించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కస్తాల గ్రామానికి చేరుకున్నారు.

స్థానిక కాంగ్రెసు శాసనసభ్యునితో పాటు కాంగ్రెసు నాయకుల ఇండ్లలో హత్యకు పాల్పడిన దుండగులు తలదాచుకున్నట్లు పుకార్లు వున్నాయి. ఈ పాశవిక హత్య సందర్భంగా యింతవరకు ఎటువంటి అరెస్టులు చేయలేదు.

శనివారం ముజిబ్ విడుదల?

కరాచీ, జనవరి 5

బంగ్లాబంధు ముజిబుర్ రహ్మాన్‌ను శనివారంనాడు విడుదల చేయవచ్చునని తెలుస్తున్నది.

ఇక్కడ లభించిన సమాచారాన్ని బట్టి ఈ అంచనా వేయడం జరిగింది.

రాష్ట్రంలో కొత్తగా 20 లక్షల మంది ఓటర్లు

హైదరాబాద్, జనవరి 5

1967 శాసనసభ ఎన్నికలలో కన్నా 20 లక్షల మంది కొత్త ఓటర్లు రానున్న శాసనసభ ఎన్నికలలో పాల్గొంటారు.

1967 ఎన్నికలలో మొత్తం ఓటరు 209 లక్షలు. ఇప్పుడు యీ సంఖ్య ప్రాథమిక సమాచారం ప్రకారం 230 లక్షలకు చేరుకున్నది.

గత సంవత్సరం లోక్‌సభ మధ్యంతర ఎన్నికలలో 217 లక్షలమంది పాల్గొన్నారు.

భారత్-పాక్ యుద్ధంలో అమెరికా దగాకోరు కుట్ర

ఆండర్సన్ సమాచారం వల్ల వెల్లడైందని టాస్ వ్యాఖ్య

మాస్కో, జనవరి 4

భారత్-పాకిస్తాన్ యుద్ధ సమయంలో స్పష్టంగా భారత్ వ్యతిరేక వైఖరిని అమెరికా తీసుకోవడాన్ని గురించి కాలమిస్టు జాక్ ఆండర్సన్ బయటపెట్టడంతో దాన్నుండి ఎలాగైనా బయటపడేందుకు ఎవరిని బలిపశువును చేద్దామా అని అమెరికన్ ప్రభుత్వం అన్వేషిస్తున్నదని సోవియట్ విమర్శించింది.

భారత్, పాక్ యుద్ధ విషయంలో వైట్‌హౌస్ సమావేశంలో చేపట్టిన ఎత్తుగడలను రహస్యాలను ఆండర్సన్ బయటపెట్టిన విషయం పాఠకులకు విదితమే.

ఆ రహస్యాలు బయటపడటంపై విచారణ జరిపించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించడంపై టాస్ వ్యాఖ్యానిస్తూ "ఎలాంటి విచారణలు జరిపించినప్పటికీ, ఇంకేమిచేసినప్పటికీ ఆ రహస్యాలు బయటపడడం వల్ల ఏర్పడిన గందరగోళాన్ని మాత్రం ఎవరూ తప్పించుకోలేరు" అని పేర్కొంది.

గత సంవత్సరం పెంటగన్ రహస్య పత్రాల ప్రచురణకన్నా కూడా హెచ్చుగా అమెరికా రాజధానిలో ఆండర్సన్ వెల్లడిం

(మిగతా 2 వ పేజీలో)

ఆర్థిక రంగ పోరాటం

ప్రధాని ప్రసంగం

కరాడ్, జనవరి 5

ఇటీవల జరిగిన యుద్ధంలో భారత్ గెల్చినప్పటికీ, ఇంకా ఆర్థిక రంగంలో పోరాటాన్ని సమైక్యంగా ఎదుర్కొని జయించవలసిన అవసర మున్నదని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ అన్నారు.

ప్రధాని పూనానుంచి కొల్హాపూర్ వెళుతూ నేటి మధ్యాహ్నం ఇక్కడ దిగారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి భారత దేశం ఆర్థికరంగంలో అనేక కష్టాలు ఎదుర్కొంటున్నదని, ఆర్థిక రంగంలోని సవాళ్ళను దేశం జయప్రదంగా ఎదుర్కొనగలదన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

మొన్న జరిగిన యుద్ధంలో భారత జవాన్లు, ఆఫీసర్లు ప్రదర్శించిన అసమాన ధైర్య సాహసాల ఫలితంగానే మనకు విజయం లభించిందని ఆమె అన్నారు.

మరికొన్ని రహస్యాలు

ఆండర్సన్ వెల్లడి

వాషింగ్‌టన్, జనవరి 4

వైట్‌హౌస్‌లో అమెరికా విధాననిర్ణాయక మండలి రహస్య సమావేశాల మినిట్స్ పూర్తిగా తనవద్ద వున్నాయని వాటిలో ప్రధాన అంశాలను తాను వెల్లడించానని జర్నలిస్టు ఆండర్సన్ తెలిపారు.

ఇప్పటివరకు తాను ప్రచురించిన విషయాలు రక్షణశాఖ వ్యవహారాలలోనివని ఆయన తెలిపారు.

ఇప్పటికి విదేశాలలోని వంద వార్తా పత్రికలతోసహా మొత్తం 700 పత్రికలు ఆండర్సన్ సమాచారాన్ని ప్రచురిస్తున్నాయి. ఇద్దరు పెంటగన్ అధికార్ల సంతకాలతో ఉన్న డాక్యుమెంట్లనుండి ఈ సమాచారం సేకరించబడింది. ఇంకా చాలాడాక్యుమెంట్లు రహస్యగూఢచారి నివేదికలు, రహస్య కేబుల్స్ తన వద్దఉన్నాయని త్వరలో వాటిని ప్రచురించబోతున్నానని ఆండర్సన్ తెలిపారు.

ఈ విషయమై విచారణ జరుపుతున్నట్లు వైట్‌హౌస్ తెలిపింది, అయితే ఆండర్సన్ వెల్లడించిన విషయాన్ని గురించి మాత్రం ఏమీ వ్యాఖ్యానించ లేదు.

వాల్డ్‌హీమ్‌తో సమర్‌సేన్ చర్చలు

ఐ. రా. స., జనవరి 5

ఐ. రా. స. లో భారత శాశ్వత ప్రతినిధి శ్రీ సమర్‌సేన్ నిన్న ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డ్‌హీమ్‌ను కలిసి చర్చలు జరిపారు.

శ్రీ సమర్‌సేన్ భారత్-పాక్ పరిస్థితిని గూర్చి, బంగ్లా ప్రభుత్వ పురోగతి గూర్చి వాల్డ్‌హీమ్‌కు తెలియచేశారు.

ముజిబుర్‌రహ్మాన్‌ను బేషరతుగా విడుదల చేయబోతున్నామని పాక్ అధ్యక్షుడు భుట్టో చేసిన ప్రకటనను భారత్ గమనించిందని శ్రీ సమర్‌సేన్ నిన్న యిక్కడ విలేకరులతో అన్నారు.

ముజిబ్ త్వరలోనే ఢాకాలో ఉంటారన్న ఆశాభావాన్ని శ్రీ సమర్‌సేన్ వ్యక్తంచేశారు.

సాధ్యమైనంత త్వరలో బంగ్లాదేశ్‌నుంచి భారత్ సైన్యాలను ఉపసంహరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

తిరిగి అమెరికా బాంబు దాడి

వియత్నాం పై

సైగన్, జనవరి 5

అమెరికా యుద్ధ విమానాలు ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం, లావోస్‌ల నిస్సైనిక మండలాలపై పౌర ప్రాంతాలపై పాశవిక బాంబు దాడులను నేడు తిరిగి ప్రారంభించాయి.

ఆ ప్రాంతాలలో కమ్యూనిస్టు దళాలు, దేశభక్తి దళాలు విజృంభించడంతో అమెరికా విమానాలు ఈ పాశవిక కృత్యానికి దిగాయి. దక్షిణ వియత్నాం కీలుబొమ్మ దళాలు కూడా ఒకచోట దాడి చేశాయి.

లావోస్ సరిహద్దులో గెరిల్లా కేంద్రమైన 'షాపూరాయ' ప్రాంతంలో కూడా అమెరికా విమానాలు బాంబులు కురిపించాయి.

రాజధానిలో చక్కెర దర విపరీతంగా పెరుగుదల

హైదరాబాద్, జనవరి 5

జంటనగరాలలో కిలో చక్కెర ఖరీదు రు. 3 లకు చేరుకున్నది. ప్రకటించిన కంట్రోలు రేటు రు 1.70 లు మాత్రమే.

కంట్రోలు రేటు రు. 1.70 ప్రకారం ప్రభుత్వం చక్కెరను అమ్ముతుందని సివిల్ సప్లయీస్‌శాఖ మంత్రి వల్లా సుబ్బారాయుడు డిసెంబరు 30 వ తేదీన ప్రకటించారు. కొత్త సంవత్సరంలో కో-ఆపరేటివ్‌లు, చౌక డిపోలద్వారా కంట్రోలు చక్కెర అమ్మకం జరుగుతుందని తెలిపారు. పది రోజులలో చక్కెర కార్డులిస్తామని కూడా మంత్రి హామీ యిచ్చారు.

హైదరాబాద్ సూపర్ బజారు కల్పతరులో చక్కెర స్టాకు లేదు. అయితే వ్యాపారస్తులు ధరను విపరీతంగా పెంచివేసి తమ దగ్గర వున్న స్టాక్‌తో డబ్బుచేసుకుంటున్నారు.

ఈ అధిక ధరలతో ప్రజలు బాధపడి పోతున్నారు. రానున్న ఎన్నికలలో డబ్బు చేసుకునే ఉద్దేశంతో ప్రభుత్వం వ్యాపారస్తులతో కుమ్మక్కయి వుండవచ్చునని భావిస్తున్నారు.

కార్డులిచ్చేందుకు అధికార మివ్వబడిన హైదరాబాద్ కలెక్టరేట్ ఇప్పటివరకు కార్డుల పంపకాన్ని ప్రారంభించలేదు. వారింకా కార్డులు రాసే దశలోనే వున్నారు. ఈ నెల 10వ తేదీ లోపల ఈ కార్యక్రమాన్ని పూర్తిచేస్తామని కలెక్టరేట్ ఎలా ప్రకటించిందో?

ఇదేవిధంగా కిరోసిన్ కూడ దొరకడం లేదు ప్రభుత్వం యిటీవలనే కంట్రోల్‌ను ఎత్తివేసింది. అయినా ప్రజలకు ప్రజలకు కిరోసిన్ లభించడంలేదు.

గుడ్డి కమ్యూనిస్టువ్యతిరేకత వల్లే అమెరికా వినాశనం

అమెరికా సెనేట్ విదేశాంగ వ్యవహారాల కమిటీ అధ్యక్షులు ఫుల్‌బ్రైట్ వెల్లడి

న్యూయార్క్, జనవరి 5

రెండవ ప్రపంచ యుద్ధకాలంనుండి అప్పటి అధ్యక్షులు ట్రూమన్ ప్రవేశపెట్టిన కమ్యూనిస్టు వ్యతిరేక గుడ్డి వైఖరిని పట్టుకుని వేళ్ళాడటం వల్లనే అమెరికాకు ఈ తిప్పలు వచ్చాయని సెనేట్ విదేశాంగ వ్యవహారాల కమిటీ అధ్యక్షులు ఫుల్ బ్రైట్ ఒక వ్యాసంలో స్పష్టీకరించారు.

మాజీ అధ్యక్షుడు హెరీ ట్రూమన్ చూపిన కమ్యూనిస్టు వ్యతిరేక పంథాను గుడ్డిగా అనుసరించి అమెరికా ఆగ్నేయాసియాలో వినాశనాన్ని, స్వదేశంలో నైతిక పతనాన్ని, తెచ్చిపెట్టుకుందని ఫుల్‌బ్రైట్ పేర్కొన్నారు.

న్యూయార్క్ మేగజైన్‌లో వ్యాసం రాస్తూ ఆయన పైవిధంగా తెలిపారు.

వియత్నాం యుద్ధంవల్ల ఏర్పడిన మూలమలుపువల్ల, అది బరువు బాధ్యతలను అమెరికన్ ప్రజలు గ్రహించేందుకు ప్రయత్నిస్తున్నపుడు, అమెరికన్ ప్రజలు ఐక్యరాజ్య సమితి నిబంధనావళిలోని అంతర్జాతీయ ఆదర్శవాదాన్ని తిరిగి చేపట్టాల్సి ఉంది అని ఆయన పేర్కొన్నారు.

1947 లో ట్రూమన్ ప్రవేశపెట్టిన కమ్యూనిస్టు వ్యతిరేక పంథాను ఫుల్‌బ్రైట్ వివరించారు. మిగతా విషయాలు ఏమైనప్పటికీ అన్నిటికన్నా ప్రధానంగా ట్రూమన్ కమ్యూనిస్టు వ్యతిరేక గుడ్డి పంథామే రెండవ ప్రపంచ యుద్ధ కాలం నాటినుండి అమెరికా విదేశాంగ విధానాన్ని యాదాంతం దానికి ఆదేశక సూత్రంగా ఉంటూ వచ్చింది.

స్టాలిన్, మావోసేటుంగ్, చివరకు హోచిమిన్‌కూడా మనకు మొత్తం ప్రపంచంలోని చెడు అంతటికి కారణాలుగా కన్పించేవారు. "హిట్లర్"స్థానే వారు వచ్చినట్లు మనం అనుకునే వారం.

ఎక్కడ ఏం జరిగినా దాని వెనక "మాస్కో కమ్యూనిజం హస్తం" ఉన్నట్లు మనకు కనిపించేది అని వ్యాసంలో ఫుల్‌బ్రైట్ చెప్పారు. ఆ వ్యాసానికి "భయానికి దాసి సత్యంలో" అని ఆయన శీర్షిక పెట్టారు.

కమ్యూనిజం భావాలను పూర్తిగా వ్యతిరేకించే ప్రాతిపదికతోనే 'అ ప్రథమంపట్లే' మనం కొన్ని విశిష్ట పరిస్థితులలో విశిష్ట

(మిగతా 2 వ పేజీలో)

హత్యకు దారితీసిన కస్తాల గ్రామ పరిస్థితి

కమ్యూనిస్టు నాయకుల హెచ్చరికలను ఖాతరుచేయని ప్రభుత్వవైఖరి దుష్ఫలితం

హైదరాబాద్, జనవరి 5

నల్గొండజిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు, కస్తాల గ్రామస్థులు శ్రీ దుబ్బాక రామిరెడ్డిని ఈ నెల 4 వ తేదీ ఉదయం 7-30 గంటలకు హత్య చేయడానికి కాంగ్రెస్ గూండాలకు ధైర్యం ఎక్కడ నుండి వచ్చింది?

కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ. శ్రీ శ్రీనివాస రావు సాయంతో ప్రభుత్వాన్న గల కాంగ్రెస్ గూండాలు, స్థానికంగా క్యాంపువేసివున్న రిజర్వుపోలీస్, చండూరు పోలీసు సబ్‌ఇనస్పెక్టరు షేక్ మహమ్మద్ సుమారు పదినెలలనుంచి గ్రామ ప్రజలను, ప్రత్యేకంగా కమ్యూనిస్టు పార్టీ సభ్యులను, సానుభూతి పరులను ఇష్ట మొచ్చినట్లు దోచుకొని, అవమానాల పాల్జేసి, ఇదేం ఇది దుర్మార్గానూ దౌర్జన్యానూ పరిగణించడం వల్ల పరిస్థితి దిగజారినంతటి స్థాయికి దిగజారిపోయి ఒక నిండు ప్రాణాన్ని బలిగొనేటంతటి స్థితికి దారి తీసింది.

చండూరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు, కస్తాలలోని రిజర్వు పోలీసు అమానుష కృత్యాలను నల్గొండ జిల్లా కమ్యూనిస్టు సమితి ఎన్నో కరపత్రాల ద్వారా, పత్రికల ద్వారా ప్రభుత్వానికి తెలిపింది. కమ్యూనిస్టు నాయకులు మంత్రులను కలుసుకొని మెమోరాండాలు యిచ్చారు.

ఉన్నతపోలీసు అధికారులను కమ్యూనిస్టు నాయకులు కలుసుకొని కస్తాల గ్రామ పరిస్థితిని వివరించారు. అయినప్పటికీ ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోలేదు. దానితో కాంగ్రెసు గూండాలకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి.

ఉద్యోగంలోకి రాకముందు కడు నిరుపేదగావున్న చండూరు సబ్-ఇనస్పెక్టరు శ్రీ షేక్ మహ్మద్ నేడు అనుభవిస్తున్న ఆస్తులు చూస్తే లంచాలు ఎంత మెక్కి వచ్చి వుంటారో అర్థమౌతుంది.

కస్తాలగ్రామ ప్రజలను రిజర్వు పోలీసు దయాదాక్షిణ్యాలకు ఈ పోలీసు సబ్ ఇన్

(మిగతా 2 వ పేజీలో)


ముఖ్య గమనిక 5-1-1972 బుధవారం నుండి విజయవాడ
1971లో విడుదలయిన
జేమ్స్‌బాండ్ 777
కృష్ణ
1972లో కూడా విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న చిత్రం
NAVRANG

ముజిబ్ విడుదల విషయమై రెడ్‌క్రాస్‌కు సమద్ విజ్ఞప్తి

తాజాపరిస్థితిని కనుక్కోవలసిందిగా

ఢాకా, జనవరి 4

ముజిబుర్ రహ్మాన్ విడుదలకు సంబంధించిన అధికృతమైన సమాచారాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం నుండి కనుగొన వలసిందని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థను తాను కోరానని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి అబ్దుస్ సమద్ వేడిక్కడ చెప్పారు.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధులతో చర్చలు జరిపిన అనంతరం సమద్ పి. టి. ఐ విలేకరికి యీ విషయాన్ని తెలియజేసారు.

ఇస్లామాబాద్‌లోని రెడ్‌క్రాస్ కార్యాలయం నుండి తాజా పరిస్థితిని తెలుసు కొనవలసిందని జెనీవా రెడ్‌క్రాస్ అధికారులను కోర వలసిందని ఢాకాలోని రెడ్‌క్రాస్ అధికారులకు విజ్ఞప్తి చేశామన్నారు.

బంగ్లా బంధును తీసుకువచ్చేందుకై పాకిస్తాన్‌కు రెడ్‌క్రాస్ విమానం వెళ్ళలేదని రెడ్‌క్రాస్ ప్రతినిధులు ల్యోగానప్‌డు పాస్కుయిర్, మార్టి తెలియ జేశారు.

ముజిబుర్ రహ్మాన్‌ను బేషరతుగా విడుదల చేస్తామని పాకిస్తాన్ ప్రభుత్వం ఎలాంటి అధికార ప్రకటన చేయలేదన్నారు. బహిరంగసభలలో మాత్రమే భుట్టో యీ ప్రకటన చేశారన్నారు.

రెడ్‌క్రాస్ సంస్థతోపాటు, దౌత్యవర్గాల ద్వారా యీ విషయమై సమాచారాన్ని పొందాలని తమ మంత్రిత్వశాఖ ప్రయత్నించిందన్నారు. అయితే ఎలాంటి ధృవీకరణ లభించలేదన్నారు.

ఎగ్జిక్యూటివ్ యింజనీరు వారి కార్యాలయము

పి. డబ్ల్యు. డి. రహదార్లు మరియు భవనములుశాఖ.
కాకినాడ.

చిట్ టెండరు నోటీసు

నెం. 1/హెచ్. బి/72 డి. 25-12-71

తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ డివిజనులో చేరియున్న ప్రభుత్వ రహదార్లకు 1972-73 సంవత్సరం మరమ్మత్తులకు పిలువబడిన టెండర్లు నిర్ణీత ఫారములలో, కాకినాడ రహదార్లు భవనములశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిచే, వారి కార్యాలయములో ది. 4-2-72 శుక్రవారం మధ్యాహ్నం గం|| 3-50 ని||ల వరకు తీసుకొనబడి, ఆ రోజునే గం|| 4-00లకు తెరువబడును.

పనియొక్క వివరములు, ధరావత్తు సొమ్ము, టెండరు ఫారముల ఖరీదు మొదలగు వివరములు డివిజను, సబ్ డివిజను, సెక్షను ఆఫీసులలోని నోటీసు బోర్డులలో చూచి తెలుసుకొనవలెను.

ప్రతి పనికి టెండరు ఫారం ఒకటింటికి (సేల్సుటాక్సు) అమ్మకపు పన్నుతో సహా ప్రతి పనికి నోటీసులో ఉదహరించిన ప్రకారం ఖరీదు "పి. డబ్ల్యు. సర్వీస్ ట్రి ఆడర్ రెమిటెన్స్" క్రింద కాకినాడ రహదార్ల భవనముల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి పేర చెల్లించి, చలాను జతపరుస్తూ దరఖాస్తుమీద ఆఫీసు పని చేయు కాలములో 25-1-72 నుండి 1-2-72 సాయంకాలము 5 గంటలకు కాకినాడ రహదార్ల భవనముల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి కార్యాలయమునుండి పొందవచ్చును. సదరు సొమ్ము ఎట్టి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు. టెండరు షెడ్యూల్సు కొరకు దరఖాస్తులు 1-2-72 వ తేది సాయంకాలము 5 గంటలలోగా మాత్రమే తీసుకొనబడును.

ప్రతి పనికి ఎదురుగా సుదహరించినట్టి టెండరుతో కట్టవలసిన ధరావత్తు సొమ్ము "రెవిన్యూ డిపాజిట్సు" పద్దుక్రింద కాకినాడ రహదార్ల భవనముల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిపేర ప్రభుత్వ ఖజానాలో జమకట్టి సదరు చలానా మాత్రమే ప్రతి టెండరునకు జత పర్చవలెను. ధరావత్తు సొమ్ము రొఖ్ఖముగా గాని లేక ఏ యితర రూపములలో గాని అంగీకరించబడదు.

ఎల్. ఎస్. కాంట్రాక్టు పద్ధతిని పనులు జరుపబడును. టెండరు పరితము అన్నియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి సర్వహక్కులు.

(సం.) టి. రాజారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
రహదార్లు భవనముల శాఖ, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితాలను సవరించి తుదిసారిగా ప్రచురించడం జరిగింది.

జాబితాలలో మీ పేరు చూచుకోండి!

మీ సమీపంలోని

పంచాయతీ సమితి కార్యాలయం
మునిసిపాలిటీ కార్యాలయం
తాలూకా కార్యాలయం
రెవిన్యూ డివిజనల్ కార్యాలయం

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సర్కిల్ కార్యాలయాలలో } హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలకు చెందిన ఓటర్లకు సంబంధించినవి.

ఓటర్ల జాబితాలు వున్నాయి.

ఈ జాబితాలలో మీ పేర్లు లేనిపక్షంలోనూ, 1971 జనవరి 1 వ తేదీనాటికి 21 సంవత్సరాలు, ఆపైబడిన వయస్సుగలవారైన పక్షంలోనూ 10 పైసల మామూలు రుసుముచెల్లించి, నిర్ణీత దరఖాస్తుఫారాన్ని పూర్తిచేసి మీరు ఓటరుగా చేరడానికి యిప్పటికీ అవకాశం వుంది.

ఇట్టి సందర్భంలో మీ నియోజకవర్గానికిచెందిన ఓటర్ల నమోదు కార్యాలయంతో వెంటనే సంప్రదించండి. అంటే హైదరాబాదు-సికిందరాబాదు జంటనగరాలకు సంబంధించినవారు హైదరాబాదులోని మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌నూ, సికింద్రాబాదు డివిజన్‌లో మునిసిపల్ అసిస్టెంటు కమిషనర్‌నూ, జిల్లాలలో రెవిన్యూ డివిజనల్ అధికారినిగానీ, తహశీల్దారునుగానీ సంప్రదించాలి. ఆయన యీ విషయంలో మీకు సహాయ పడ్తారు.

ఎస్. ఎ. ఖాదర్
ఛీఫ్ ఎలక్టోరల్ అధికారి.

టాస్ వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

చిన ఈ సమాచారం రాజకీయ దుమారాన్ని లేపింది.

ప్రస్తుతం బట్టబయలైన యీ రహస్యాలను పెంటగన్ రహస్యాలతో టాస్ పోల్చింది.

ఈ రహస్యసమావేశంలో పాల్గొన్నవారు మేధావులే, ఇండో చైనాలో అమెరికా విధానాన్నికూడా రూపొందించినవారని టాస్ తెలిపింది.

భారత-పాకిస్తాన్ యుద్ధ కాలంలో అమెరికా పక్షపాతంతో కూడిన వైఖరిచేపట్టిందని యాహ్యాఖాన్ జరిపించిన జనహత్యను పూర్తిగా బలపర్చిందని అండర్సన్ సమాచారం ప్రకటించడానికి ముందే మనకు తెలుసు.

అయితే ఈ రహస్యాలు వెల్లడవటంవల్ల అమెరికా విధానం ఎంతదగా కోరువిధానమో, భారత వ్యతిరేక ప్రచారంలో అమెరికా ఎంత ఘోరంగాపోయిందో, ఐరాసలోను బయటా కూడా యుద్ధాన్ని మరింత రెచ్చగొట్టేందుకోసమే అమెరికా ఎలా కుట్రలు పన్నిందో ఇప్పుడు బయటపడింది.

"అమెరికా విధానం పెకింగ్‌లో ప్రశంసించబడుతూంది" అని వ్యాఖ్యానంపేర్కొంది.

"వాషింగ్టన్ చర్యల అన్నిటికీ చైనా నాయకత్వం పూర్తిగా మద్దతు నివ్వడం అన్నది, కాకతాళీయమేమీ కాదు.

పెకింగ్ నాయకత్వం బంగ్లాదేశ్ విముక్తి పోరాటానికి శత్రువులుగా అమెరికాతో బాటు ఒకే శిబిరంలో వున్నారు. అని టాస్ వ్యాఖ్యానించింది.

తూర్పు జర్మనీ పత్రిక ఖండన

భారత్ ఉపఖండంలో యుద్ధాన్ని ఎలాగైనా విస్తరింపజెయ్యాలని నిక్సన్ ప్రభుత్వం కుట్ర పన్నటంపట్ల తూర్పు జర్మనీ వార్తా పత్రికన్యూస్ డ్యూచ్‌లాండ్ తీవ్రంగా ఖండించింది.

"కన్నంలో పట్టుబడ్డ దొంగ" అన్న శీర్షిక క్రింద ఒక వ్యాసం ప్రచురిస్తూ, పై విషయం పేర్కొంది. భారత్‌కు పూర్తి వ్యతిరేకంగా దురాక్రమణదారుణ్ణి పూర్తిగా బలపర్చేందుకు పరమ దగాకోరు తర్కాను వాషింగ్టన్ చేపట్టిందని జర్నలిస్టు జాక్ అండర్సన్ రహస్య పత్రాల ద్వారా బట్టబయలు చేశారని పత్రిక వ్రాసింది.

"తన సామ్రాజ్యవాద విధానాన్ని వాషింగ్టన్ మరోసారి కార్యాచరణలో పెట్టింది.

గ్లేవిట్జుపై దాడి (రెండవ ప్రపంచ యుద్ధకాలంలో పోలెండ్‌పై నాజీల దాడి) సమయంలోను, టోంకిన్ జలసంధి విషయంలోను కూడా ఇలాగే జరిగింది. అసలు దురాక్రమణదారుని ఖండించడం మానివేసి, పైగా ఆ దురాక్రమణకు గురైన దేశాన్ని నిందించడం అనేది సామ్రాజ్యవాద విధానాల్లో ఒకటి. పైగా ఈ రహస్య పత్రాలవల్ల అమెరికా భారత ఉపఖండంలో పథకం ప్రకారం యుద్ధాన్ని విస్తరింపచేసి, వియత్నాం యుద్ధం వలె చేయాలని కుట్రపన్నినట్లుస్పష్టంగావెల్లడైంది. అయితే విముక్తి దళాలు త్వరిత గతిని ముందుకు సాగటంవల్ల అమెరికా కుట్రలు వమ్మైనాయి అని పత్రిక తెలిపింది.

55 కోట్ల మంది భారతీయులకు, 7½ కోట్ల మంది స్వేచ్ఛా బంగ్లా ప్రజలకు అత్యంత ప్రమాదకర శత్రులెవరో మరోసారి రుజువైంది. తమ శత్రువైన అమెరికా సామ్రాజ్యవాదాన్ని వారు బాగా గుర్తు పెట్టుకుంటారు. ఆ అమెరికా సామ్రాజ్యవాద పాలకులే ఈ వారు ఉత్తర వియత్నాంపై యుద్ధ విమానాలతో బాంబుదాడులు కురిపిస్తూ యుద్ధ ఖైదీలను విడిచేంత వరకు ఇలాగే దాడులు చేస్తామనిచెప్పున్నారు. అదే అమెరికా సామ్రాజ్యవాద నాయకులు ఇజ్రాయిల్‌కు ఫాంటం విమానాల సరఫరాను కొనసాగిస్తామని హామీ లిచ్చారు అని పత్రిక తెలిపింది.

పాక్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు పునఃపరిశీలన

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ప్రకటన

ఢాకా, జనవరి 5

స్నేహదేశాలతో గతంలో ఆక్రమణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను కొత్తగా పరిశీలించవలసి వున్నదని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి అబ్దుస్ సమద్ వేడిక్కడ ప్రకటించారు.

కలకత్తామీదుగా ఢిల్లీ వెళ్ళే ముందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమది వారసత్వ ప్రభుత్వం కాదని తెలియజేశారు. అందుచేత ఆక్రమణ ప్రభుత్వం గతంలో చేసుకున్న ఒప్పందాలను కొత్తగా పరిశీలించకుండా వాటి భారాన్ని తమ దేశం భరించబోదని అన్నారు.

భారత విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఆహ్వానంపై ఆయన ఢిల్లీ వెళుతున్నారు. ఢిల్లీలో ఆయన అయిదురోజుల పాటు వుంటారు.

వరంగల్ ఇంజనీరింగ్ విద్యార్థుల నిరవధిక సమ్మె

వరంగల్, జనవరి 4

స్థానిక ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు దళాలవారీ నిరాహారదీక్షతోపాటు నిరవధిక సమ్మె ప్రారంభించారు.

దళాలవారీ నిరాహార దీక్ష కాలేజీ ఆవరణలో జరుగుతున్నది.

ఈ కాలేజీకి స్వయం ప్రతిపత్తిగాని లేదా భారత్‌లోని ఏ ఇతర సాంకేతిక సంస్థకైనా అనుబంధితం చేయాలని విద్యార్థులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు.

ఐదుసంవత్సరాల ఇంజనీరింగ్ కోర్సును ఆరు సంవత్సరాలకు పొడిగించిన యూనివర్శిటీ పాలనవల్ల విద్యార్థులు విసుగెత్తారు. అంతేకాదు. పరీక్షలు తరుచుగా వాయిదా పడటం విద్యార్థులకు మరీ చికాకుగా వుంది. ఈ డిమాండ్ తక్షణమే పరిష్కారం కాని పక్షంలో జనవరి 12 నుండి ప్రారంభమయ్యే పరీక్షలను బహిష్కరిస్తామని విద్యార్థులు ఏకగ్రీవంగా నిర్ణయించారు.

దళాల వారీ నిరాహార దీక్షను శ్రీయుతులు ఎస్. ఎస్. ఆచారి, రామదాసు, మల్లికార్జున రావు, అగ్నిహోత్రి. అకారే ప్రారంభించారు.

ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల అయిన దీనికి స్వయం ప్రతిపత్తి ఇవ్వాల్సిన ఆవశ్యకతను కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం ఎంతో అవసరం.

టోక్యో, జనవరి 5

1972 జూలైకన్న ముందే ఒకినావా దీవులను జపాన్‌కు వప్పగించవలసిందిగా నిక్సన్‌ను కోరగలనని జపాన్ ప్రధానమంత్రి ఇసాకుసాటో తెలియ చేశారు.

నిక్సన్‌తో జనవరి 6 వ తేదీన శిఖరాగ్ర చర్చలు జరిపేందుకు సాన్ క్లిమెంట్ బయలుదేరి వెళుతూ సాటో యీ ప్రకటన చేశారు.

రామిరెడ్డి

(1 వ పేజీ తరువాయి)

స్పెక్టర్ వదిలివేశాడు

గ్రామంలోని కల్లు తప్పతాగి, కోళ్ళు తిని నిషాతో కైపెక్కిన ఈ పోలీసు ప్రజలను అమానుషంగా హింసించడమే కాకుండా, స్త్రీలను అవమానాల పాల్జేస్తూ పరమ కీచకులనే పేరు గాంచారు. ఈ గ్రామం నుండి బాటసారిగా వెళ్లేవారైనా వీరికంట పడితే చాలు, దక్షిణ యిచ్చుకోనిదే బయటికి వెళ్ళడానికి వీలు లేదు.

కస్తాల కాంగ్రెస్ గూండాలకు ఏజంటుగా వ్యవహరించిన పోలీసు సబ్ ఇన్స్పెక్టరుకు ఆ గ్రామ కాంగ్రెస్‌వారు నారాయణపురంలో గల ఆయన తోటకు కరెంటు పంపుసెట్, పైపులు బహుమతిగా ఇచ్చారు.

లంచాలకు పేరు మోసిన చందూరు సబ్ ఇన్స్పెక్టరు లోగడ [illegible] అమాయకులను అరెస్టుచేసి లంచాలకు పీడించిన ఘటనల సందర్భంగా సస్పెండ్ అయ్యాడు. అప్పటినుండీ కనపడ్డ కాంగ్రెస్ నాయకుల కాళ్ళపైబడి బాటుగా వ్యవహరిస్తానని మాటయిచ్చి ఉద్యోగంలోకి ఎక్కాడు.

రిజర్వుపోలీసు. ఈ పోలీసు సబ్ ఇన్స్పెక్టరు దుర్మార్గాలను ఎప్పటికప్పుడు కమ్యూనిస్టుపార్టీ నిర్దిష్టమైన ఆధారాలతో కరపత్రాలలో ప్రకటించింది.

1971 మార్చి 3 వ తేదీన ప్రజాసమితి, కాంగ్రెసు ఎం. ఎల్. ఎ శ్రీ గోవర్ధనరెడ్డికి కస్తాలగ్రామంలో జరిగిన ఘర్షణను పోలీసు సబ్-ఇన్స్పెక్టరు అదునుగా కమ్యూనిస్టులపై నెట్టి 15 మందిని చిత్రహింసలపాలు జేశాడు.

డి. ఎస్. పి. తన చెప్పు చేతల్లో ఉన్నాడనీ, తనకు ఎదురు ఎవరూ లేరని ఈ సబ్ ఇన్స్పెక్టరు ప్రచారం.

కస్తాలలోని రిజర్వు పోలీసు, చందూరు సబ్ ఇన్స్పెక్టరు జాజేసిన లంచాల జాబితా వ్రాయడానికి పూనుకుంటే ఒక పెద్ద గ్రంథమౌతుంది.

24 సంవత్సరాల స్వాతంత్ర్యం అనంతరం కూడా ఇటువంటి దారుణ కృత్యాలు సాగిస్తున్న పోలీసు సబ్ఇన్స్పెక్టరుపై విచారణకు ప్రభుత్వం సిద్ధంగావుండి, అయనను సస్పెండు చేస్తే ఈ తని అక్రమ చర్యలన్నిటినీ రుజువు చేయడానికి సిద్ధంగా వుంటారని నల్గొండజిల్లా కమ్యూనిస్టు సమితి గత నవంబరు నెలలోనే ఒక కరపత్రం ద్వారా ప్రకటించింది. విచ్చల విడిగా ఇటు వంటి దమన కాండ సాగించితే తీవ్ర పరిణామాలు సంభవిస్తాయని హెచ్చరించింది కూడా.

డాక్టర్ గౌడ్ ఖండన

హైదరాబాద్, జనవరి 5

శ్రీ దుబ్బాక రామిరెడ్డి హత్యపై ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ఈ క్రింది ప్రకటన పత్రికలకు విడుదల చేశారు.

కాంగ్రెస్ శాసన సభ్యులు శ్రీ శ్రీనివాసరావు బలపరుస్తున్న, కాంగ్రెస్‌కు చెందిన గూండాలు యీ నెల 4 వ తేదీ ఉదయం కస్తాల గ్రామ కమ్యూనిస్టు కార్యకర్త, నల్గొండ జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు అయిన శ్రీ రామిరెడ్డిని దారుణంగా హత్య చేశారు.

ఆశ్చర్యకరమైనది, గమనించదగ్గ విషయం యేమిటంటే గ్రామంలో రిజర్వు పోలీసు క్యాంపు వుండి, సబ్ ఇన్స్పెక్టరు హత్యా సమయంలో గ్రామంలో లేరు.

హత్య అనంతరం గూండాలు గ్రామంలో ఊరేగింపుగా వెళ్ళి గ్రామంలో ని యితర కమ్యూనిస్టు కార్యకర్తలపై కూడా దాడి చేశారు. ఈ ఘటన పోలీసులు గూండాలతో కుమ్మక్కైన పోలీసుల నిగ్గుదేలైన వైఖరిని తెలియజేస్తుంది. ఈదాడికిగురైన శ్రీమెండు మారయ్య నల్గొండ ఆసుపత్రిలో అడ్మిట్ అయినారు.

మా పార్టీ నాయకులు ఈ విషయాన్ని మధ్యాహ్నం ఒంటిగంటకు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుకు తెలిపారు. ఈఘటనపై ఆయనకు అందిన తొలి వర్తమానం ఇదే. డిప్యూటీ సూపరింటెండెంటు సాయంత్రం 5 గంటలకు ఆ గ్రామానికి బయలుదేరారు.

కాంగ్రెస్‌లోని కొన్నివర్గాలు, రాజకీయ ప్రత్యర్థులనూ, క్రియాశీల కార్యకర్తలను హత్య చేయడమే పనిగా పెట్టుకున్నట్లు కన్పిస్తున్నది. ఇది వాతావరణాన్ని కలుషితం చేయడానికి మాత్రమే తోడ్పడుతుంది. వారు ఇది హెచ్చరికగా తీసుకొని తమ పంథాను మార్చుకుంటారని ఆశిస్తున్నాను.

ఈ ఘటనపై సరియైన విచారణ జరుపుతారని జిల్లా పోలీసు అధికారులపై విశ్వాసం వుంచరాదు, ఈఘటనపై విచారణకు హైదరాబాదునుండి ప్రత్యేకంగా అధికారులను పంపాలి.

స్థానిక రిజర్వుపోలీసు ప్రత్యేకంగా సబ్ఇన్స్పెక్టరును అక్కడినుండి తొలగించాలి. సబ్ఇన్స్పెక్టరు ప్రవర్తనపై విచారణ జరిపించాలి. తన బాధ్యతలను విస్మరించడమే కాకుండా బహుశా ఈ దుష్కృత్యంలో ఆయన హస్తంకూడా వుండవచ్చు. ఇందుకు అతనిని శిక్షించితీరాలి.

పోటీచేయబోనని శ్రీ బ్రహ్మానందరెడ్డి

హైదరాబాద్, జనవరి 4

ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి రానున్న శాసన సభ ఎన్నికలలో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నారు.

నేటిరాత్రి యిక్కడ యు. యన్. ఐ. విలేకరికిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పైవిధంగా చెప్పారు.

ఈ నిర్ణయాన్ని చాలాకాలం క్రితమే తాను తీసుకొన్నానని, ఇంతకుముందే తన స్నేహితులకు తెలియ చేశాననిఆయనఅన్నారు.

ఈవిషయంలో ఊగిసలాటగాని, పునరాలోచనగాని లేదు.

పోటీ ప్రజాసమితిచే అన్ని సీట్లకు పోటీ

హైదరాబాద్, జనవరి 5

తెలంగాణా ప్రాంతంలోని మొత్తం 101 సీట్లలోను పోటీ తెలంగాణా ప్రజా సమితి పోటీచేస్తుంది.

ఈ విషయాన్ని పోటీ తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షులు డి. సత్యనారాయణపత్రికా గోష్టిలో ప్రకటిస్తూ ప్రత్యేక తెలంగాణాకై ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు.

శ్రీ చెన్నారెడ్డి నాయకత్వంగల ప్రజా సమితికి కేటాయించిన "పాం చిహ్నాన్ని" తమకు కేటాయించవలసిందిగా ఎన్నికల కమిషన్‌ను కోరానని అన్నారు.

ప్రజా సమితి రెండవ వార్షిక సమావేశం జనవరి 8, 9 తేదీలలో జరుగుతుంది. అభ్యర్థుల ఎన్నిక నిమిత్తం పార్లమెంటరీ బోర్డును యీసమావేశంలో ఏర్పాటు చేస్తారు.

కాంగ్రెసు మహిళా విభాగం విజ్ఞప్తి

మొత్తం సీట్లలో 60 శాతాన్ని తమకు కేటాయించవలసిందిగా ఎ. పి. సి. సి. మహిళావిభాగం నిన్న సమావేశమై డిమాండ్ చేసింది.

జిల్లాలలోను, నగరంలోను అడ్‌హాక్ కమిటీలను ఏర్పర చేటప్పుడు కూడ మహిళలకు తగిన ప్రాతినిధ్యం యివ్వాలనికోరారు.

తెలిచ్చేరి ఘటనలపై న్యాయ విచారణ

తిరువనంతపురం, జనవరి 5

తెలిచ్చేరిలో గత వారం జరిగిన ఘర్షణలపై న్యాయవిచారణ జరిపించాలని కేరళ ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర మంత్రివర్గ సమావేశంఅనంతరం హోం మంత్రి శ్రీ కరుణాకరన్ ఈ విషయం చెప్పారు. ఎవరు విచారణ జరిపేది ఇతర వివరాలు త్వరలో నిర్ణయించబడతాయన్నారు. ఇప్పటికి 170 మంది వ్యక్తులు ఈ సందర్భంగా అరెస్టు చేయబడ్డారు. ఈ విచారణకు నియమించే కమీషన్ నిబంధనలను రూపొందిస్తున్నారు. అరెస్టయిన వారిపై శిక్షలు విధించడానికి ఈ విచారణ ఫలితం అడ్డురాకుండా చూస్తారు.

పునర్నిర్మాణం

గతవారం ఘర్షణలు, అల్లర్లలో నష్టపోయిన విద్యాసంస్థలు, పూజామందిరాలను ప్రభుత్వఖర్చుతో పునర్నిర్మించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈఘర్షణలలో సైనికులకు చెందిన రెండుగృహాలకు నష్టం జరిగింది

ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ అనారోగ్యంగా వున్నందున హోంమంత్రి ఈ విషయం తెలిపారు

విద్యార్థి కుటుంబానికి సహాయం

తుంబవద్ద పోలీసు కాల్పులలో మరణించిన విద్యార్థి కుటుంబానికి సాయంగా 5 వేల రూపాయలు మంజూరు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది.

పుల్ బ్రైట్ విమర్శ

(1 వ పేజీ తరువాయి)

మైన సత్యాలను పూర్తిగా విస్మరించడం జరిగింది.

ఒక తరం కాలం నుండి ఈ వంటింటి దేవుళ్ళకి పూజ చేయడమే మనకు నేర్పేరు దాన్ని వదిలించుకోవడం అంతసులభమైనదేంకాదు. అయితే ఇంతకాలం ఎవరితో అయితే మనం పోట్లు పెట్టుకున్నామో ఆ నియంతలు, ఆ యుద్ధప్రభువులు మన లాటివారు మాత్రం కాదనే క్లిష్టసత్యాన్ని అమెరికన్ ప్రజలు ఇప్పటికైనా గుర్తిస్తున్నారని నేను అనుకుంటున్నాను.

క్రుశ్చేవ్, మావో, హోచిమిన్‌లను 'కమ్యూనిస్టు' అన్న పేరుగనుక లేకపోయి నట్లయితే, వారు మనం గౌరవించాల్సిన వ్యక్తులని మనం గుర్తించి వుండే వారమని నా అభిప్రాయం.

వారిపైఖరి కొంతకఠినంగా వుండవచ్చు ఒక్కొక్కప్పుడు మనకు కష్టం కల్గించేదికావచ్చు. అయితే వారు దేశభక్తులు మనం అంగీకరించలేక పోయినప్పటికీ ఒక సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నవారు. అంతే కాదు వారు అన్నిటి కన్నా ముఖ్యంగా తమ తమ ప్రజల సౌభాగ్యం కోసం కృషికి కట్టుబడి ఉన్నవారు అని పుల్‌బ్రైట్ చెప్పారు.

యస్. టి. సి. ద్వారా బంగ్లాదేశ్‌తో వాణిజ్యం

న్యూఢిల్లీ, జనవరి 4

బంగ్లాదేశ్‌తో వ్యాపారాన్ని ప్రభుత్వ వాణిజ్య సంస్థ (స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్) ద్వారా నిర్వహిస్తారు.

బంగ్లాదేశ్‌కు వెంటనె కావలసివున్న వస్తువులను యస్. టి. సి కొనుగోలుచేసి, కొత్తగా ఆవిర్భవించిన బంగ్లాదేశ్‌లో ఏర్పాటు చేసే ప్రభుత్వ వాణిజ్య సంస్థకు అందచేస్తుంది.

ప్రైవేటు వాణిజ్యానికి అనుమతివ్వటం జరగదు. అయితే యీ నిర్ణయం సరిహద్దులలో సంప్రదాయంగా జరిగే వ్యాపారానికి వర్తించదు.

బంగ్లాదేశ్‌కు అవసరమయిన వస్తువుల కొనుగోలుకు కావలసిన ఆర్థిక కేటాయింపులను చేశారు. బంగ్లాదేశ్‌లో కొరతను ప్రైవేటు వ్యక్తులు అవకాశంగా తీసుకోవటాన్ని నిరోధించేందుకై ప్రభుత్వస్థాయిలో వ్యాపారము చేయాలని నిర్ణయించటం జరిగింది.

ఈ నిర్ణయం తీసుకోవటానికి మరొక కారణం బంగ్లాదేశ్ వెళ్ళే ఎక్కువ ఖరీదు వస్తువులు నాణ్యంగా వుండే విధంగా వుండాలని ప్రభుత్వంభావించటం. ఆవిధంగా అయితేనే బంగ్లాదేశ్‌లో భారత్ ప్రతిష్ఠ దెబ్బతినకుండావుంటుంది.

ఆర్థిక సహాయానికి సంబంధించిన వివరాలతో భారత్ ప్రతినిధివర్గం ఢాకానుండి ఢిల్లీకి తిరిగి వచ్చింది. ఈ వివరాలను బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆర్థిక సలహాదార్ల అంచనాలపై రూపొందించారు.

ఢాకాలో నాగా విద్రోహుల లొంగుబాటు

న్యూఢిల్లీ, జనవరి 5

నాగా విద్రోహుల "కమాండర్ జనరల్" తినసెలీ డిసెంబరు 22 న ఢాకాలో భారత్ రక్షణ దళాలకు లొంగిపోయారు.

ఆయనతో పాటు మరో ముగ్గురు నాగా సైనిక "బ్రిగేడియర్లు" కూడా లొంగిపోయారు. వారందరినీ గత రాత్రి ఢిల్లీకి తరలించారు.

శాంతి చర్చలకై భారత్-పాక్‌లకు విజ్ఞప్తి

జకార్తా, జనవరి 4

శాంతిచర్చలను ప్రారంభించ వలసిందిగా భారత్-పాకిస్తాన్‌లకు ఇండొనీషియా విదేశాంగమంత్రి ఆదం మాలిక్ నేడు విజ్ఞప్తి చేశారు.

ఉభయదేశాలు కోరినట్లయితే మధ్యవర్తిత్వ పాత్రను నిర్వహించటానికి తమ దేశం సిద్ధంగా వుందని ఆదం మాలిక్ పునరుద్ఘాటించారు. ఉభయదేశాలు తమ విభేదాలపై శాశ్వత పరిష్కారాన్ని సాధించగలవన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

భారత ఉపఖండంలో శాంతిని కాపాడే నిమిత్తం ఉభయ దేశాలు ప్రత్యక్ష చర్చలు ప్రారంభించాలని తాము కోరుకుంటున్నామని తెలియ చేశారు

బంగ్లాదేశ్‌లోని తమ రాయబార కార్యాలయాన్ని మూసివేయాలని తమ ప్రభుత్వం భావించటం లేదని చెప్పారు.

ముజిబుర్ రహమాన్‌ను విడుదల చేయాలన్ననిర్ణయం మంచిదని తెలియజేశారు.

అమెరికాచే బంగ్లాదేశ్ గుర్తింపు నిర్ణయం వాయిదా

న్యూయార్క్, జనవరి 4

బంగ్లాప్రభుత్వాన్నిగుర్తించే విషయంపై నిర్ణయాన్ని అమెరికా ప్రభుత్వం వాయిదా వేసినట్లు వాషింగ్టన్‌నుండి అందినవార్తల ద్వారా తెలుస్తున్నది:

ఢాకాలోని అమెరికా దౌత్యకార్యాలయాధిపతి బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి అబ్దుస్ సమద్‌ను కలుసుకున్నపుడు బంగ్లాదేశ్‌ను అమెరికా గుర్తించాలని అబ్దుస్ సమద్ అమెరికా దౌత్యాధికారిని కోరారు.

షేక్ ముజిబుర్‌రహమాన్ బంగ్లాదేశ్‌కు తిరిగి వచ్చిన అనంతరం ఏర్పడనున్న పరిణామాలను గమనించాలని అమెరికా ప్రభుత్వం భావిస్తున్నది. అప్పటిదాకా పాక్ అధ్యక్షుడు భుట్టో, ముజిబుర్‌రహమాన్‌ల మధ్య చర్చలకు అమెరికా ప్రభుత్వం ప్రోత్సాహాన్ని యిస్తుంది.

భారత ఉపఖండం పరిణామాలపై బహిరంగ ప్రకటనలు చేయవద్దని అధికారులందరిని నిక్సన్‌ప్రభుత్వం ఆదేశించింది.

బల్గేరియాలోని పాక్ రాయబారి బంగ్లాకు విధేయత

సోఫియా, జనవరి 4

బల్గేరియాలోని పాకిస్తాన్ రాయబారి కమల్ నేడు బంగ్లాదేశ్‌కు విధేయతను ప్రకటించారు.

పాక్ ప్రభుత్వంతో ఆయన తన సంబంధాలన్నింటినీ త్రెంచివేసుకున్నారు.

ముజిబ్ విడుదలపై పరస్పర విరుద్ధమైన వార్తలు

న్యూఢిల్లీ, జనవరి 4

షేక్ ముజిబుర్ రహ్మాన్ ఎప్పుడు విడుదల అవుతారన్న సమస్యపైన, ఏవిధంగా ఆయన స్వదేశానికి చేరుకుంటారన్న విషయంపైన వివిధ వర్గాల నుండి పరస్పర విరుద్ధమైన వార్తలు వస్తున్నాయి.

ముజిబురును ఎప్పుడు విడుదల చేసేదీ విడుదల అనంతరం ఢాకాకు వెళ్ళటానికి ఆయనకు అనుమతి లభిస్తుందా అన్న విషయమై పాక్ అధ్యక్షుడు భుట్టో యింత వరకు స్పష్టంగా ప్రకటించలేదు

ముజిబుర్‌రహ్మాన్‌ను తీసుకువచ్చేందుకై ఒక విమానాన్ని సిద్ధంగా వుంచామని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి అబ్దుస్ సమద్ నేడు ఢాకాలో ప్రకటించారు. ఆ విమానం పాకిస్తాన్ వెళ్ళి తిరిగి ఢాకా రాగలదని తెలిపారు.

ముజిబ్ స్వదేశం వచ్చే ఏర్పాట్లు చేసేందుకై తామూ యితర దేశాలు ఎన్నుకొనవచ్చని ఆయన అన్నారని రాయిటర్ తెలియజేస్తున్నది.

షేక్ ముజిబ్ ఢాకాకు యీ వారాంతంలో వెళ్ళవచ్చునని [illegible] దినపత్రిక "న్యూ టైమ్స్" తెలియచేసింది.

ముజిబుర్ స్విట్జర్లాండ్ విమానంలో వెళ్ళవచ్చని ధృవీకరించబడిన వార్తలు తెల్పుతున్నాయని కరాచీనుండి వెల్వడే "డి స్టార్" వెల్లడించింది

పాక్ రేడియో ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 4

"తూర్పుపాకిస్తాన్‌నుండి భారత సైన్యాల ఉపసంహరింప చేసేందుకై షేక్ ముజిబుర్ రహ్మాన్ త్వరలో తిరిగి తూర్పు పాకిస్తాన్ వెళ్ళగలరని" పాకిస్తాన్ రేడియో నేటి రాత్రి ప్రకటించింది.

5 లక్షల మంది శరణార్థుల స్వదేశ పయనం

కలకత్తా, జనవరి 5

ఇప్పటికి దాదాపు 5 లక్షల మంది శరణార్థులు భారత్‌నుండి బంగ్లాదేశ్ తిరిగి చేరుకున్నారని బంగ్లా పునరావాసమంత్రి కమరుజ్జమాన్ ఢాకాలో చెప్పారు.

మూడు రోజులుగా ప్రభుత్వం అమలు పరుస్తున్న శరణార్థుల తరలింపు పథకం క్రింద ఇప్పటికి 70 వేల మంది పైగా స్వదేశం చేరుకున్నారు.

రెండు జనరేటింగ్ యూనిట్ల స్థాపన

హైదరాబాద్, జనవరి 4

కొత్తగూడెం థర్మల్‌స్టేషన్‌వద్ద రెండు జనరేటింగ్ యూనిట్లను స్థాపించేందుకై రాష్ట్ర విద్యుత్‌బోర్డు ఒక పథకాన్ని రూపొందించింది.

రెండు జనరేటింగ్ యూనిట్లు ఒక్కొక్కటి 110 మెగావాట్ల శక్తి గలవి.

విద్యుత్ బోర్డు పథకాన్ని అమలు పర చేందుకు రు. 42.50కోట్లువ్యయంకాగలదు.

124.2 కోట్ల కిలోవాట్ల విద్యుత్‌వాడకందార్లకు సరఫరా చేసేందుకు యీ పథకం వలన అవకాశం ఏర్పడుతుంది. దీనివలన వాడకందార్ల నుండి రు. 4.51 కోట్ల ఆదాయం విద్యుత్‌బోర్డుకు లభించగలదు.

ఈ పథకం రెండు నెలలలో అమలు గావచ్చని భావించబడుతున్నది.

పోలెండ్ ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, జనవరి 5

పోలెండ్ ఉన్నతాధికార ఆర్థిక ప్రతినిధి వర్గం రేపిక్కడికి చేరుకుంటుంది.

20 మంది సభ్యులున్న ఆ ప్రతినిధి వర్గానికి పోలెండ్ ఉపప్రధాని, గనులు, విద్యుత్ శాఖ మంత్రి అయిన మ్రిచేగా నాయకత్వం వహిస్తున్నారు.

పోలెండ్ ఆర్థిక ప్రతినిధి వర్గం భారత్‌లో 11 రోజులపాటు వుంటుంది. ఉన్నతాధికారులతో చర్చలు జరుపుతుంది.

పోలెండ్ ప్రతినిధివర్గంతో చర్చలు జరిపే భారత ప్రతినిధివర్గానికి కేంద్ర ఉక్కు-గనుల శాఖ మంత్రి శ్రీ మోహన్ కుమారమంగళం నాయకత్వం వహిస్తారు.

పోలెండ్ ప్రతినిధివర్గం మొదటి మూడు రోజులు ఢిల్లీలో చర్చలుజరిపిన అనంతరం బొకారో ఉక్కుఫ్యాక్టరీ సందర్శిస్తుంది.

జనవరి 15 నుంచి ఉభయ దేశ ప్రతినిధి వర్గాలమధ్య తిరిగి చర్చలు ప్రారంభమవుతాయి. ప్రధానంగా, భారత్ కోకింగ్ బొగ్గు పరిశ్రమను అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకునే విషయమై ఉభయ ప్రతినిధివర్గాలు చర్చలు జరుపుతాయి.

భారత్ విదేశ వాణిజ్య మంత్రితో, పరిశ్రమల మంత్రితో కూడా ఆ ప్రతినిధివర్గం చర్చలు జరుపుతుంది.

విముక్తి పోరాటానికి అమెరికా, చైనాల ద్రోహం

ఖర్గపూర్ సభలో శ్రీ ఇంద్రజిత్ గుప్తా విమర్శ

ఖర్గపూర్, జనవరి 4

బంగ్లాదేశ్ విముక్తి పోరాటానికి అమెరికా, చైనాలు ద్రోహం చేశాయని ఖర్గపూర్ సభలో లోక్‌సభలో కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా నిశితంగా విమర్శించారు.

వేలాది మంది రైల్వే కార్మికులు డిసెంబరు 12 వ తేదీనుండి ఊరేగింపుగా బయలుదేరి ఆగ్నేయ రైల్వేమెన్ యూనియన్ వర్కింగ్ కమిటీ సమావేశ స్థలం వద్దకు వెళ్ళి యూనియన్ అధ్యక్షులు ఇంద్రజిత్ గుప్తాకు స్వాగతం చెప్పారు. ఇంద్రజిత్ గుప్తాను ఊరేగింపుతో లోకో షెడ్డు వద్ద విశాలస్థలానికి నినాదాలతో గొనివచ్చారు. అనంతరం బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ ఎం. వి. రంగారావు కార్మికుల ఐక్యతను గురించి వివరిస్తూ, కార్మిక ప్రతినిధులు పార్లమెంటుకు ఎక్కువమంది వెళ్ళి, కార్మికుల రాజ్యం వచ్చేవరకు పోరాటం జరపాలన్నారు.

శ్రీ ఇంద్రజిత్ గుప్తా బంగ్లాదేశ్ పోరాట పూర్వాపరాలను, భారత్‌కు సోవియట్ యూనియన్ ఏ విధంగా సంపూర్ణ సహకారం ఇచ్చిందీ వివరించారు.

కమ్యూనిస్టుపార్టీ బహిరంగసభలు

నర్సాపురం, జనవరి 4

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా శింగరాజుపల్లిలో శ్రీ దొంగ [illegible] అధ్యక్షతన కమ్యూనిస్టుపార్టీ బహిరంగసభ జరిగింది

శ్రీయుతులు ఏలూరి సుబ్బారావు, ఎడాల శ్యామసుందరరావు మన్యం సభలో బంగ్లాదేశ్ అవతరణ ప్రాముఖ్యం, సోషలిస్టు దేశాలు ముఖ్యంగా సోవియట్ యూనియన్ అందజేసిన సహాయాన్ని గురించి వివరించారు. అత్యవసర పరిస్థితి పేరుతో గోదావరి బ్యారేజీ నిర్మాణాన్ని వాయిదా వేయరాదని, ఎరువుల బ్లాక్ మార్కెట్టును అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

మొగల్తూరులో

నర్సాపురం తాలూకా మొగల్తూరులో శ్రీ కామిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి మన్యం, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వంకసత్య నారాయణ మాట్లాడారు.

కొవ్వూరులో

నర్సాపురం తాలూకా కొప్పర్రులో శ్రీ పాలిశెట్టి ఎరాంజనం అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు మన్యం, వంకా సత్యనారాయణ సభలో ప్రసంగించారు

ఎరువులు బ్లాక్ మార్కెట్‌లో అమ్మబడుతున్నాయి. కల్తీ కూడా జరుగుతున్నది. వీటికి కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని గత 5 ఏండ్లుగా దెబ్బతిన్న కారణంగా వ్యవసాయ పెట్టుబడులు లేక సతమతమవుతున్న రైతాంగం నుండి బ్యారేజీ, డ్రైనేజీ సెస్సుల్ని వసూలు చేస్తున్న ప్రభుత్వ చర్య అది కాపాడోవృత్తికి అవరోధంగా తయారైనది. కనుక సెస్సుల వసూళ్ళు నిలుపు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూను, ముజిబుర్ రహమాన్ విడుదలకు ప్రపంచ మానవతావాదులు తీవ్రకృషి చేయాలని కోరుతూ తీర్మానించారు.

మద్దూరులో సభ

విజయవాడ, జనవరి 5

బంగ్లాదేశ్ విమోచనోత్సవం సందర్భంగా విజయవాడ తాలూకా మద్దూరులో కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన బహిరంగసభ జరిగింది

శ్రీ ఓబయ్య అధ్యక్షత వహించిన ఈ సభలో కృష్ణాజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మైనేని లక్ష్మణస్వామి, యువజన నాయకులు శ్రీ ఉప్పుగంటి నాగేశ్వరరావు శ్రీ యన్. నాగేశ్వరరావు ప్రసంగించారు

సభానంతరం సోవియట్ ఫిలిం ప్రదర్శించబడింది.

దేశరక్షణ నిధికి విరాళాలు

శ్రీకాకుళంజిల్లా సాబాను మోటారు వర్కర్స్ యూనియన్ సభ్యులు దేశరక్షణ నిధికి ఒకరోజు జీతం రు. 101/- లు యూనియన్ ప్రధాన కార్యదర్శి ద్వారా జిల్లా కలెక్టరుకు అందజేశారు.

రాజమండ్రి నుండి

రాజమండ్రి డివిజన్‌నుండి రక్షణనిధికి రు. 2 లక్షల 73 వేల రూపాయలు వసూలైనట్లు స్థానిక సబ్ కలెక్టర్ శ్రీ యం. కె. రే. తెలియజేశారు.

ఇందులో ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్సు వారు 1 లక్ష 25 వేలు, రాజమండ్రి ప్రాంతం రైస్‌మిల్లర్ల సంఘం రు. 1 లక్ష, రాజమండ్రి వాణిజ్యమండలి రు. 3 వేలు, ప్రభుత్వ కళాశాల రు. 10 వేలు, సినీ ఎగ్జిబిటర్లు రు. 6 వేలు, గవర్నమెంటు ట్రైనింగ్ కళాశాలవారు 2 వేలు ఇచ్చినవి వున్నాయి.

పేపరు మిలు కార్మికులచే దేశ రక్షణ నిధి

దేశ రక్షణ నిధికిగాను ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్లు వర్కర్లు, స్టాఫ్ ఒకరోజు వేతనాన్ని సమర్పించటానికి ఇటీవల ఆంధ్ర పేపరు మిల్లు వర్కర్ల యూనియన్ అధ్వర్యాన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశానికి శాసనసభ్యులు యూనియన్ ప్రెసిడెంటు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి అధ్యక్షత వహించారు

- వర్కర్ల స్టాఫునుండి ఒకరోజు వేతనం మొత్తం రు. 40,000 లు. అంతే మొత్తాన్ని మేనేజిమెంటు వేసి, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు అందచేస్తారు.

రాజమండ్రి నవభారత గురుకులం రెసిడెన్షియల్ హైస్కూలు సిబ్బంది దేశరక్షణ నిధికి రు. 118 లు విరాళం ఇచ్చారు.

మంగళగిరి

మంగళగిరి మాస్టర్ వీవర్ల అసోసియేషన్ తరఫున దేశరక్షణనిధికి రు. 1,116/- లు విరాళం ఇచ్చారు

పెనుగొండ

పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ గ్రామ పంచాయితీ సిబ్బంది రు. 2 వేలు, స్థానిక యువజన సంఘం రు. 371 దేశరక్షణ నిధికి విరాళం పంపారు.

తణుకు

తణుకు రోటరీ క్లబ్ రు. 2 వేల చెక్కు దేశరక్షణ నిధికి రాష్ట్ర వ్యవసాయ మంత్రికి అందజేశారు

పశ్చిమ గోదావరిజిల్లా పోలీసు సిబ్బంది తమ సూపరింటెండెంటు శ్రీ థామస్ ద్వారా మంత్రి మదన మోహన్‌కు రు. 2 వేలు దేశరక్షణకు విరాళం ఇచ్చారు.

కృష్ణాజిల్లా యువజన, విద్యార్థి సమాఖ్యలచే

కృష్ణాజిల్లా యువజన విద్యార్థిసమాఖ్యల అధ్వర్యాన ఇటీవల వసూలు చేయబడిన రు. 626 విజయవాడ గవర్నరుపేట స్టేట్ బ్యాంకులో దేశరక్షణనిధి ఎక్కౌంటులో జమ కట్టారు.

విజయవాడలో బాలల సేవాదళంచే

విజయవాడలోని బాలల సేవాదళం బాలికలు నాలుగురోజులు విజయవాడ బజార్ల వెంట తిరిగి హుండీలద్వారా రు. 140 లు వసూలుచేసి, దేశరక్షణ నిధికి సమర్పించారు.

ఈ వసూళ్ళలో కుమారి కొల్లి ప్రభాతి, కొల్లి ప్రశాంతి, మల్లాది శైలజ, బొల్లా భరతి, గన్నె సెసాలి పాల్గొన్నారు వీరంతా 9 నుండి 12 సంవత్సరాల వయస్సుగల బాలికలే.

ఈ దశమి రోజున బంగ్లాదేశ్ సహాయార్థం రు. 182/- లు విరాళాలు వసూలు చేసి పంపిన విషయం పాఠకులకు విదితమే.

ఇంత చిన్న వయస్సు బాలికలు యీ కార్యక్రమం చేపట్టినందుకు ప్రజలు వీరిని ప్రోత్సహిస్తూ హుండీలలో డబ్బులు వేశారు.

భూస్వాములచే వ్యవసాయ కార్మికుని హత్య

గాజీపూర్, జనవరి 3

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర గాజీపూర్‌లో జిల్లా కమ్యూనిస్టు సమితి అత్యవసర సమావేశం గత నెల 13 వ తేదీన జరిగింది.

ఒక వ్యవసాయ కార్మికుణ్ణి గ్రామ భూస్వాములు హత్యచేసిన చర్యను సమావేశం తీవ్రంగా విమర్శించింది.

ఘటన వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి. గత డిసెంబరు 8వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు గ్రామంలో వ్యవసాయ కార్మికులు శాంతియుతంగా ప్రదర్శన జరుపుతుంటున్నారు. అపుడు భూస్వాములు ప్రదర్శనపై దాడిచేసి హరదేవ్ అనే కార్మికుణ్ణి హత్యచేశారు.

ఈ కార్మికుని భూస్వాములు లాఠీలు, బల్లాలతో తీవ్రంగా దాడి ప్రదర్శన నుండి దూరంగా తీసుకుపోయి అక్కడ కూడా తీవ్రంగా హింసించారు. తరువాత పోలీసులు హరదేవ్‌ను స్టేషన్‌కు తరలించిన అనంతరం అక్కడ చనిపోయాడు.

ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించి భూస్వాములను శిక్షించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే పోలీసులు భూస్వాములపై ఏ విధమైన చర్య తీసుకోకపోవడమే కాకుండా 39 మంది వ్యవసాయ కార్మికులపై కేసు పెట్టారు.

మరణించిన కార్మికుని కుటుంబం పట్ల హృదయపూర్వక సానుభూతి ప్రకటిస్తూ, ఆ కుటుంబానికి సర్వవిధాలా తోడ్పడాలని జిల్లాలోని వ్యవసాయ కార్మికులందరికీ సమావేశం విజ్ఞప్తి చేసింది.



విజయవాడ ఇస్కస్ ఆధ్వర్యాన సోవియట్ ల్యాండ్ నెహ్రూ అవార్డు గ్రహీతలైన విజయకుమార్ సిన్హా నరేంద్ర దేవ్ లకు సన్మానం జరిగింది

ప్రజారక్షణ సమితిలో ప్రజా సంఘాలకు ప్రాతినిధ్యం లేనిపితి

ఏలూరు, జనవరి 4

పశ్చిమ గోదావరిజిల్లాలో ఈనాటి అత్యవసర పరిస్థితిని పురస్కరించుకుని అన్నివర్గాల ప్రజల సహకారాన్ని సమీకరించి, దేశరక్షణ యత్నాలను ఇనుమడింపజేయుటకై జిల్లా కలెక్టరు శ్రీ యన్. ఆర్. గోవిందరాజన్ ప్రజారక్షణ సమితిని ఏర్పాటుచేశారు. ఆయన దానికి అధ్యక్షులు. ఉపాధ్యక్షులుగా పరిషత్ చైర్మన్ శ్రీ అల్లూరి బాపినీడు, కోశాధికారిగా కలెక్టరు పి. ఎ. శ్రీ యమ్. చంద్రశేఖరరావు, శాసనసభ, మండలి సభ్యులు, పార్లమెంటుసభ్యులు, సమితి, మునిసిపాలిటీల అధ్యక్షులు, కాలేజి ప్రిన్సిపాల్సు, రోటరీ అధ్యక్షులు, మరో 14 మందితో ఈ సమితి ఏర్పాటయినది.

ఇందులో ప్రముఖ వర్తకులు, వర్తక సంఘాల అధ్యక్షులు కూడా ఎక్కువగా వున్నారు.

ఈ రక్షణ సమితిలో కాంగ్రెసు సంఘాల నాయకులను వివిధ రూపాలలో ప్రవేశపెట్టడం జరిగింది. దేశరక్షణ యత్నాలకు వెన్నెముకగావున్న రైతు సంఘాలనుగాని, కార్మిక సంఘాలనుగాని, ప్రధాన ప్రతిపక్ష రాజకీయపార్టీల ప్రతినిధులనుగాని స్థానం కల్పించలేదు.

దేశ రక్షణ, అత్యయిక పరిస్థితుల దృష్ట్యా అనేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. ప్రధానంగా బాధలకు గురి అవుతున్న సామాన్యులకు, శ్రామిక ప్రతినిధులకు ప్రాతినిధ్యం లేకపోవడం ప్రజలను, ప్రభుత్వ యంత్రాంగానికి, వ్యాపారుల దోపిడీకి గురిచేయడం తప్ప మరొకటి కాదు. (వి. వి.)

మార్చి 25 న ముజిబ్ యిచ్చిన సందేశం

కలకత్తా, జనవరి 4

మార్చి 25 న పాకిస్తాన్ సైన్యం మూకుమ్మడి హత్యాకాండ ప్రారంభమయిన కొద్ది నిమిషాల తరువాత షేక్ ముజిబుర్ రెహ్మాన్ తమ ప్రజలకు పంపిన సందేశంలో స్వాతంత్ర్య యుద్ధంలో మహోన్నత త్యాగాలు చేయవలసిందిగా ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేశారు.

బెంగాలీ భాషలో వున్న సందేశాన్ని రహస్య రేడియో ద్వారా ప్రసారం చేశారు. ఆ సందేశంలో యిలా వున్నది:

"పాకిస్తాన్ సాయుధ దళాలు పీల్‌ఖానా వద్దగల తూర్పు పాకిస్తాన్ రైఫిల్సు హెడ్‌క్వార్టర్సు పైనా, రాజాబాద్‌లోని సాయుధ పోలీసుల పైనా దాడిచేశాయి. ఢాకానగర వాసుల్లో లక్షమంది నిరాయుధులైన ప్రజలను చంపివేశారు. బంగ్లాదేశ్ వివిధ ప్రాంతాలలో పాకిస్తాన్ దళాలు జరుపుతున్న అమానుష హత్యలకు అనేక లక్షలమంది గురవుతున్నారు.

దేశ స్వాతంత్ర్యం కొరకు ప్రజలు పాకిస్తాన్ సైన్యాలను ఎదుర్కొంటున్నారు. స్వాతంత్ర్యమును ధైర్యంగా ఎదుర్కొంటున్నారు, ఈ విముక్తి యుద్ధంలో చివరి త్యాగాలు చేయవలసిందిగా ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అల్లా మీకు సహాయం చేయుగాక. జై బంగ్లా."

తోక తెగిన మొసలి కూన

మద్రాసు, జనవరి 4

కొంతకాలం క్రితం నగరంలోని కూవం నదిలో రహస్యంగా ప్రవేశించి పెద్ద సంచలనం కలిగించిన మొసలితోక నేడు తెగిపోయింది

ఫోర్టు రైల్వే స్టేషన్‌వద్ద నదికి అడ్డంగా ఉన్న రైలు పట్టాలమీద ఈ మొసలి పడుకుంది. ఇంతలో ఒక రైలువచ్చి దానిమీదుగా పోగా మొసలి తోకలో ఒక అడుగు భాగం తెగిపోయింది. వెనక కాలిపై చిన్న దెబ్బ కూడా తగిలింది. అయితే అది ఇంకా బ్రతికే వుంది.

గత కొద్ది నెలలుగా యీ మొసలికోసం వెదుకుతున్న మద్రాసు జంతు ప్రదర్శనశాల బృందం హుటాహుటిగా అక్కడికి వచ్చి ఓ పదినిమిషాలు తంటాలుపడి ఎలాగో దానిని పట్టుకున్నారు.

తర్వాత మొసలిని జంతు ప్రదర్శనశాలకి తీసుకువెళ్ళారు. ఆరు అడుగుల మూడు అంగుళాల పొడవున్న ఈ మొసలిపిల్లను బ్రతికించడానికి తీవ్ర ప్రయత్నాలు జరుపుతున్నారు.

తిరుపతిలో సంస్కృత విశ్వ విద్యాలయం పేదల యిళ్ళ పీకివేతకు యత్నం

తిరుపతి, జనవరి 5

ఆంధ్రలో నెలకొల్పనున్న సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలోనే నెలకొల్పబడుతుందని అనుకున్నారు. ఆంధ్ర ప్రభుత్వం యీ సంస్కృత విశ్వవిద్యాలయ స్థాపనకై 400 యకరాల స్థలాన్ని కేటాయించి వుంచవలసినదిగా చిత్తూరు జిల్లా కలెక్టరుకు ఉత్తర్వు జారీ చేసినట్లు తెలుస్తున్నది. తిరుపతికి పశ్చిమాన, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి తూర్పున ప్రస్తుతం వేలాది మంది పేదలు పాకలు వేసుకుని కాపురముంటున్న స్థలాన్ని యిందుకు కేటాయిస్తారని ఆ పేదల గుడిసెలు పీకివేస్తారని అనుకుంటున్నారు. (వి.వి)

కనీస వేతనాలకై హోటల్ కార్మికుల ఐక్యతావశ్యకత

నెల్లూరు టౌన్ హోటల్ వర్కర్స్ జనరల్‌బాడీలో పిలుపు

నెల్లూరు, జనవరి 4

కనీస వేతనాలు అమలు జరిపించుకొనుటకు హోటల్ కార్మికులంతా ఐక్యం కావాలని నెల్లూరు టౌన్ హోటల్ వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశంలో వక్తలు ఉద్బోధించారు

ఈ సమావేశం డిసెంబరు 30 న తిక్కరాజువారి సత్రంలో యూనియన్ అధ్యక్షుడు శ్రీ వి. అనంతరామయ్య అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. రామసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ హోటల్ కార్మికులకు డిసెంబరు 16 నుండి ప్రకటించిన కనీసవేతనాలు జనవరి నుండి అమలు జరపాలని, అలా అమలు జరిపించుకొనుటకు కార్మికులంతా ఐక్యం కావాలని అన్నారు.

యూనియన్ అధ్యక్షుడు శ్రీ వి. అనంతరామయ్య మాట్లాడుతూ పాక్ యుద్ధంలో భారత్ సాధించిన విజయం, అమెరికా కుట్రలు, చైనా జాతీయ దురహంకారులు పాక్‌ను బలపర్చటం తదితర విషయాలను ప్రస్తావించారు. దేశంలో పెరిగిపోతున్న ధరలు తగ్గించుకొనుటకు కార్మికులంతా ఐక్యం కావాలన్నారు. హోటలు కార్మికులు కనీస వేతనాలు అమలు జరిపించుకొనుటకు కార్మికులంతా యూనియన్‌లో సభ్యులు కావాలన్నారు.

దేశరక్షణనిధి క్రింద కార్మికులు రు. 200 వసూలుచేసి జిల్లాకలెక్టరుకు యివ్వాలని తీర్మానించారు

భారత్ సోవియట్ మైత్రి ఒప్పందాన్ని బలపరుస్తూ విమానాలపై అమెరికా దాడులను ఖండిస్తూ తీర్మానం చేశారు.

నెల్లూరు ఇస్కస్ జనరల్ బాడీ: బహిరంగ సభ

నెల్లూరు, జనవరి 4

నెల్లూరు శాఖ ఇస్కస్ జనరల్‌బాడీ సమావేశం డిసెంబరు 30 న కళ్యాణ సదన్‌లో జరిగింది.

సమావేశంలో ప్రదేశ్ ఇస్కస్ మహాసభకు ప్రతినిధులను ఎన్నుకున్నారు.

అనంతరం శ్రీ పి. మధుసూదన శాస్త్రి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సభలో వి. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ కుమారి ఎస్. అహ్మదీబీ ప్రసంగిస్తూ సోవియట్ యూనియన్ చరిత్రను, భారత్‌కు అన్ని విధాలా విశ్వసనీయ మిత్రదేశంగా సోవియట్ పాత్ర, భారత్ సోవియట్ మైత్రి ఒప్పందం ప్రాముఖ్యతను వివరించారు.

మద్రాసులోని సోవియట్ కాన్సలేట్ జనరల్ కార్యాలయం వైస్ కాన్సల్ భారత్ సోవియట్ మైత్రి ఒప్పందం విశిష్టవంతమైందన్నారు.

శ్రీ పి. మధుసూదనశాస్త్రి తుదిపలుకుల అనంతరం బంగ్లాదేశ్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, యుద్ధ సమయంలో సోవియట్ యూనియన్ అందించిన సహాయానికి హర్షం వెలిబుచ్చుతూ, ముజిబుర్‌రెహ్మాన్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, భారత్ సైన్యానికి జేజేలర్పిస్తూ, ప్రముఖ శాస్త్రవేత్త విక్రమ్ సారాభాయి ఆకస్మిక మరణానికి సంతాపం తెలియజేస్తూ తీర్మానాలు చేశారు.

తిరుపతి విశ్వవిద్యాలయ ఆవరణలో సైకిల్ దొంగతనాలు

తిరుపతి, జనవరి 5

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆవరణలోని వివిధ ఆఫీసులు, కళాశాలలవద్ద నుండి గత ఆరునెలల్లో సుమారు 100 సైకిళ్ళు దొంగిలించబడ్డాయి. విశ్వవిద్యాలయ ఆవరణలోనే దొంగలున్నట్లు తెలుస్తోంది. ఈ సైకిళ్ళను మద్రాస్, మైసూరు రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు, పోలీసు అధికారులు కూడా యీ దొంగలను పట్టుకోలేక పోతున్నట్లు తెలుస్తోంది.

ఇప్పుడైనా విశ్వవిద్యాలయ ఆవరణలో రెండు సైకిల్ స్టాండులు ఏర్పాటు చేసి, వాచ్‌మెన్‌ను నియమించటం మంచిదని సైకిళ్ళు కోల్పోయినవారు తెలియచేస్తున్నారు. (వి. వి.)

విద్యుత్ కార్మికుల తొలగింపు యత్నం

విజయవాడ, జనవరి 5

విద్యుచ్ఛక్తి శాఖలో 220 కె. వి. సబ్ స్టేషన్ సిబ్బందికి నోటీసులు యిచ్చి తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు. సుమారు 60 మంది వర్కర్లున్నారు. కార్మికులు అనేక కష్టాలకోర్చి కొత్తగూడెంనుండి గుణదల వరకు లైనువేశారు. ఇప్పుడు 220 కె. వి. లైను, సబ్‌స్టేషను పూర్తి అయినాయి.

అందుచేత ఆ కార్మికులను పనుల నుండి తొలగించకుండా, 1968 లో ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు జారీ చేసిన జీవో ప్రకారం విద్యుచ్ఛక్తి బోర్డు ఆపరేషన్ సిబ్బందిలో విలీనం చేసుకోవలసిందిగా కోరుతున్నారు.

భువనగిరి తాలూకాలో భయానక కరువు పరిస్థితి

శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి మెమొరాండం; తగిన చర్యలు తీసుకొనగలనని ముఖ్యమంత్రి హామీ

భువనగిరి, జనవరి 4

నల్గొండజిల్లా భువనగిరి తాలూకాలో ఏర్పడిన భయానక కరువు పరిస్థితులను వివరిస్తూ తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి తగు చర్యలు గైకొనాలని కోరుతూ 30 గ్రామాల ప్రజలిచ్చిన వినతిపత్రాలను, మరో మెమొరాండంను ప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి యిటీవల ముఖ్యమంత్రికి అందజేశారు

తాలూకాలో ఏర్పడ్డిన విషమపరిస్థితిని పరిశీలించి, తగిన చర్యలు తీసుకొనగలనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు

ఆ వినతి పత్రాలలో, మెమొరాండంలో యీ క్రింది అంశాలున్నాయి:

భువనగిరి తాలూకాలో గత నాలుగు సంవత్సరాల నుండి వర్షాలు లేక భయానక కరువు పరిస్థితి ఏర్పడింది. చెరువు కుంటల్లోకి నీరు రాలేదు. వ్యవసాయ బావులన్నీ ఎప్పుడో ఎండిపోయాయి. పశువులకు మేతలేదు. తిండి గింజల ధరలు అదే పనిగా పెరిగిపోతున్నాయి. త్రాగేందుకు ప్రజలకు పశువులకు నీరు లేక అనేక అవస్థలు పడవలసి వస్తున్నది. వేలకు వేలు ప్రజానీకం పొట్ట చేతబట్టుకొని పోవడంవల్ల, విజయవాడ్ కృష్ణా జిల్లాలకు వెళ్ళారు. చిక్కి చిక్కిన పశువులను రైతాంగం కబేళాలకు అమ్ముకొంటున్నారు.

ఇలాంటి పరిస్థితులలో ఆలిండియా భూమి తనఖా బ్యాంకులు, సహకార పరపతి సంఘాలు పంచాయితీ సమితులు ఇచ్చిన అప్పుల వసూళ్ళకు ప్రభుత్వం పూనుకొన్నది. ఇలాంటి భయానక పరిస్థితిలో రైతాంగాన్ని ఆదుకొనేందుకు బదులుగా అప్పుల వసూళ్ళకు పూనుకోవటం దారుణం అని పేర్కొన్నారు.

శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి డిసెంబరు 23 నుండి 27 వరకు భువనగిరి తాలూకా కొలనుపాక, సోమారం, బొందుగుల, వంతిపురి, ఇక్కుర్తి, ఇబ్రహీంపేట, బంగుటూరు, మలాపురం తదితర గ్రామాలకు వెళ్ళి అక్కడి ప్రజానీకం ఎలాంటి దుర్భర పరిస్థితులనెదుర్కొంటున్నారో ఆ మెమొరాండంలో వివరించారు.

ఈ సంవత్సరం అప్పు, జరీబు శిస్తులను మాఫీ చేయించాలని, ఇతర అన్ని రకాల అప్పుల వసూళ్ళను వాయిదా వేయాలని, కరువు నివారణ పనులకు యింకా ఎక్కువ మొత్తాలను కేటాయించాలని, కరువు నివారణ పనులు కంట్రాక్టర్లకు కాక, నేరుగా వ్యవసాయ కార్మికులకే యివ్వాలని, గడ్డి డిపోలను ఏర్పాటు చేసి, పశుసంపదను కాపాడాలని, పంచాయతీ గ్రామంలో చౌకడిపోలపెట్టి కిలో బియ్యం 75 పైసలకు, జొన్నలు 50 పైసలకు ప్రభుత్వం సప్లై చేయించాలని వ్యవసాయ పనుల నిర్వహణకు తక్కావీ రూపంలో విత్తనాలను, ఎరువులను ఇవ్వాలని కోరారు

ఈ తాలూకాలో ఏర్పడిన విషమ పరిస్థితులను వెంటనే పరిశీలించి తగు చర్యలు గైకొనగలనని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

అధికారులు వచ్చేవరకు గ్రామాధికార్లు నిర్బంధ వసూళ్ళకు పూనుకొనకుండా రైతు సంఘ కార్యకర్తలు రైతాంగాన్ని సంఘటిత పరచుచూ వారి కోర్కెలు సాధించేందుకు నాయకత్వం వహించాలని శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి పిలుపిచ్చారు.

154 మందికి 10 రోజుల రిమాండ్

కన్ననూర్, జనవరి 4

తెలిచ్చేరి ఘటనకు సంబంధించి అరెస్టు చేయబడిన 154 మందిని ఎగ్జిక్యూటివ్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేటు ఎదుట హాజరుపరిచారు. వారందరిని 10 రోజులపాటు రిమాండ్‌లో వుంచవలసిందిగా మేజిస్ట్రేటు ఉత్తర్వులు జారీ చేశారు.

మరో 12 మందిని నేడిక్కడ అరెస్టు చేశారు ముందు జాగ్రత్త నిమిత్తం సట్టనూర్ వద్ద మరొక 7 గురిని అరెస్టు చేశారు.

పానూరు వద్దగల దేవాలయాల ముందు రక్షణ దళాలను ఏర్పాటుచేశారు

ఎడక్కాడ్ వద్ద ఒక శాఖను విధ్వంసించటానికి కొంతమంది విఫలయత్నం చేశారు. ఈ సంఘటన మినహా జిల్లాలోని ఇతర ప్రాంతాలలో ఎలాంటి సంఘటనలు జరుగలేదు [illegible] పోలీసులు కేసును నమోదు చేసుకున్నారు.

రాష్ట్ర సచివాలయ సాంస్కృతిక సంఘం రజతోత్సవం

హైదరాబాద్, జనవరి 4

రాజకీయ మత సైద్ధాంతిక దోషాల వల్ల ప్రపంచమంతటా ఏర్పడిన ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రజల నైతిక స్థాయి పెంచాలని మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సచివాలయ సాంస్కృతిక సంఘ రజతోత్సవం సందర్భంగా ఆయన ప్రసంగించారు.

సంస్కృతి కేవలం వినోదానికేగాక మానవుడి స్థాయి పెంచడానికి ఉపయోగపడాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు

అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కె. రావు ప్రసంగించారు.

రక్షిత నీటి పథకాలకు శంకుస్థాపన

అమలాపురం, పెనుగొండలో

అంబాజీపేట, జనవరి 4

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం పంచాయితీ సమితికి చెందిన ముక్కామల గ్రామంలో రక్షిత నీటి పథకానికి పంచాయతీ రాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి ఈనెల 2వ న శంకుస్థాపన చేశారు. ఈ పథకానికి గాను రు 80 వేలు మంజూరు చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ప్రసంగిస్తూ ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రెవ్వురేసి [illegible] పేరిట ఇద్దరేసి ఆరోగ్యశాఖాధికారులు పని చేస్తున్నారని, గ్రామాలలోని ప్రజలు రు. 10 వేల వంతున భరించిన పక్షంలో ఇద్దరు అధికార్లలో ఒకరిని మరొక గ్రామంలోని ప్రజల అవసరాలను చూచేందుకు డిస్పెన్సరీలను ఏర్పాటు చేసే యోచన ప్రభుత్వానికి కలదని వెల్లడించారు.

గ్రామ ప్రజల తరఫున శ్రీ వి. సత్యనారాయణమూర్తి (సర్పంచ్) మంత్రికి విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. సభకు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ సత్యనారాయణ రావు అధ్యక్షత వహించారు.

అంతకు క్రితం గ్రోవాన భీమనపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాలకు, ప్రాథమిక పశు వైద్యశాల భవనానికి శ్రీ తోట రామస్వామి శంకుస్థాపన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలకు రు 24,800 లు ఖర్చు అయ్యాయి. పోతే రు 12 వేలు వ్యయముతో పశు వైద్యశాల భవనాలకు శ్రీ శివంగు [illegible] స్థలాన్ని [illegible] విరాళం ఇచ్చారు

అమలాపురం సమితి సిబ్బంది రు 5,116 లు దేశ రక్షణ నిధికి విరాళం ఇస్తారని బి. డి. వో. శ్రీ పి. వెంకటేశ్వరరావు యీ సందర్భంగా ప్రకటించారు. భీమనపల్లి [illegible] పరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ [illegible] వెంకట్రావు తన చేతి వాచీని దేశ రక్షణ నిధికి విరాళంగా మంత్రికి అందజేశారు. అనంతరం జరిగిన వేలంలో ఆ వాచీని సర్పంచ్ శ్రీ శివంగు వీరరాఘవరావు రు. 250 లకు పాడారు తను సిబ్బంది, బాలబాలికలు కలసి రు. 400 లు రక్షణనిధికి సమర్పించగలమని కూడా హెడ్మాష్టరు వాగ్దానం చేశారు. ఇదే సభలో దెయ్యేరు, గున్నేపల్లి సర్పంచ్ శ్రీ సుబ్బారావు రక్షణనిధికి [illegible] సమర్పించారు.

పెనుగొండలో

పెనుగొండ జనవరి 4

పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండలో డిసెంబరు 27 వ తేదీన రక్షిత మంచినీటి పథకానికి పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి, ఎరువుల అభివృద్ధికి మార్కెటింగ్‌శాఖ మంత్రి శ్రీ మూర్తిరాజు శంకుస్థాపన చేశారు.

అనంతరం పంచాయితీ బోర్డు ఆవరణలో జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రులు భారత్ - పాక్ యుద్ధం గురించి వివరించి దేశరక్షణనిధికి విజ్ఞప్తి చేశారు.

పెనుగొండ పంచాయితీ సిబ్బంది వసూలు చేసిన రు. 2 వేలు సమర్పించారు. కాకిలేరు పంచాయితీవారు రు. 5 [illegible] సమర్పించారు. తర్వాత శ్రీ వెలగా సూర్యనారాయణ రక్షిత మంచినీటి పథకానికై సర్పంచ్ చేసిన కృషిని అభినందించారు. పెనుగొండలో కనీసం ఒక్క చౌకడిపో కూడాలేదని, రైస్‌మిల్లులను, ఆహారధాన్యాల వ్యాపారాన్ని జాతీయంచేయాలని డిమాండ్ చేశారు. శ్రీ మాటి వెంకట సుబ్రహ్మణ్యం రు. 10 వేలు ఎరువుల అభివృద్ధికి విరాళం యిచ్చినట్లు సభలో ప్రకటించారు.

భీమవరం వార్తలు

(విశాలాంధ్ర విలేకరి)

యువజన సంఘం ఏర్పాటు

భీమవరం, జనవరి 5

భీమవరం తాలూకా గొరగనమూడిలో యువజన సమాఖ్య శాఖ ఏర్పాటు చేయబడింది. శ్రీ యుతులు టి. కృష్ణమూర్తి అధ్యక్షులుగా, వి. సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా, డి. మోహనరావు కార్యదర్శిగా, మరో ముగ్గుర్ని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

పాక్ దురాక్రమణ యుద్ధంలో అసువులు విడిచిన జవాన్లకు జోహార్లు అర్పిస్తూను, ప్రజల హక్కుల కోసం యువకులు పోరాడాలనీ, యింకా పలు తీర్మానాలు చేశారు

రజకులకు గృహవసతికై విజ్ఞప్తి

ఇండ్లులేని పేద రజకులకు గృహవసతి కల్పించవలసిందిగా పట్టణ రజకజనసేవా సంఘం తీర్మానించింది. పై సమావేశం డిసెంబరు 28 వ తేదీన శ్రీ దోనం గవిరాజు అధ్యక్షతన జరిగింది.

ఆర్థికంగా బాధ పడుతున్న రజకుల కుటుంబాలకు రు. 500/= రుణం యివ్వవలసిందిగాను, పట్టణంలో సహకార సంఘం నెలకొల్పవలసిందిగాను విజ్ఞప్తి చేశారు.

నూతన సంఘానికి శ్రీయుతులు కింతాడ సుబ్బారావు అధ్యక్షులుగా, దమిసెట్టి సుబ్బారావు ఉపాధ్యక్షులుగా, చిటికెల వీరభద్రరావు కార్యదర్శిగా, రామలింగేశ్వరరావు సహాయ కార్యదర్శిగా, మండపాక పోలయ్య కోశాధికారిగా, 11 మంది కార్యవర్గ సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నికైంది.

చిట్ ఫండుకు ప్రారంభోత్సవం

భీమవరం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రారంభించిన చిట్‌ఫండు వ్యాపారానికి శ్రీ డి. సత్యనారాయణమూర్తి ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు భోగయ్య, నిమ్మల పంగయ్య ప్రభృతులు ప్రసంగించారు. బ్యాంకు కొనసాగిస్తున్న అభివృద్ధి కృషిని వక్తలు అభినందించారు.

కళాశాల అధ్యాపకుని మృతికి సంతాపం

స్థానిక కళాశాలలో సోషల్ వర్క్ డిపార్టుమెంటు అధ్యాపకుడు శ్రీ రాజారావు ఆకస్మిక మృతికి కళాశాల సిబ్బంది, విద్యార్థులు విచారం వ్యక్తంచేసి, ఆయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

రేడియో

శుక్రవారం జనవరి 7

శక 1893 పుష్య 17

విజయవాడ

357.1 మీ. 840 కిలోసై.

ఉదయం: 5.55 వందేమాతరం, తిరుప్పావై పఠనం, ప్రసార విశేషాలు: 6.02, ఆం. వా: 6.04 భక్తిరంజని: 6.40 సూక్తిముక్తావళి: 6.45 పొలం పనులు: 6.55 దేశభక్తిగేయాలు: 7.02 ఆం. వా: 7.04 కార్యక్రమవిశేషాలు: 7.05 తె. వా: 7.15 గాంధీమార్గము: 7.20 టి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం: 8.00 హిం. వా: 8.10 ఆం. వా: 8.20 హై. వలె. 9.00 హిం. వా: 9.04 ఆం. వా: 9.04 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 చిత్ర తరంగిణి: 12.05 నాదస్వరం: 12.30 తె. వా: 12.40 కార్మికుల కార్యక్రమము: 1.10 సనిడి సంగీతం: 1.20 చిత్ర తరంగిణి: 1.30 తరుణీ మండలి: 1.50 వాతావరణ సూచన: 2.00 ఆం. వా: 2.10 అబ్దుల్ కరీంఖాన్: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 ప్రకటించబడును: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 పద్యపఠనం: 6.25 వ్యవసాయదారులకు: 6.30 చిత్రతరంగిణి: 7.02 ఆం. వా: 7.04 కార్యక్రమ విశేషాలు: 7.05 తె. వా: 7.15 పంట పీటలు: 7.45 యువవాణి: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 త్యాగరాజ ఉత్సవం మద్రాస్ నుండి రిలే: 11.00 జనగణమన - సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. 740 కిలోసై.

ఉదయం: 6.00 వందేమాతరం, 6.02 ఆం. వా: 6.04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ: 6.10 భక్తిరంజని: 6.40 సూక్తిముక్తావళి: 6.45 గానం: 7.02 ఆం. వా: 7.04 కార్యక్రమవివరణ: 7.05 తె. వా: 7.15 గాంధీమార్గము: 7.25 సంకీర్తనం: 7.45 గానసుధ: 8.00 హిం. వా: 8.10 ఆం. వా: 8.20 వయొలిన్: 9.00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.05 చిత్రపీఠం: 12.20 హిందీ పాఠం: 12.30 తె. వా: 12.40 కార్మికుల కార్యక్రమం: 1.10 వయొలిన్: 1.30 తరుణీ మండలి: 1.50 వాతావరణ సూచన: 2.00 ఆం. వా: 2.10 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 వి. వలె: 5.55 ప్రసార విశేషాలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 తె. వా: 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం: 6.30 గ్రామసీమలు: 7.00 అనగా అనగా కథలు: 7.05 తె. వా: 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి: 7.45 చిత్రపీఠం: 8.00 నడుస్తున్న చరిత్ర: 8.15 కీర్తనలు: 8.45 హిం. వా: (కడపటి వార్తలు) 9.00 ఆం. వా: 9.15 త్యాగరాజ ఆరాధనోత్సవం (తిరుచ్చినుండి రిలే): 11.00 వాతావరణ సూచన, జనగణమన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - (బి)

217.4 మీ. 1380 కిలో సై.

ఉదయం: 6.30 వందేమాతరం, 6.40 ఈశ్వర అల్లా తేరేనాం: 7.00 హిం. వా: 7.02 విరామ సంగీతం: 7.05 రేడియో కళా[illegible]: 7.30 నేటి కార్యక్రమం: 7.35 కర్ణాటక సంగీతం: 7.50 ముషాయిరా: 8.00 కర్ణాటక సంగీతం: 8.15 విరామ సంగీతం: 8.20 చిత్రపీఠం: 8.35 ఫిల్మీగానే: 8.50 ఉ. వా: 9.00 మాటేటి మహేందర్ సితార్: 9.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 గంగూబాయి హంగల్: 2.10 హిం. వా: 2.20 ఫిల్మీగానే: 2.30 బహినోంసే: 3.00 హిం. వా: 3.02 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6.30 సుగమ సంగీతం: 6.45 ఫిల్మీగానే: 6.05 హిం. వా: 6.10 పాశ్చాత్య సంగీతం: 6.40 ఆంగ్లం: 7.00 హిం. వా: 7.02 నేటి కార్యక్రమం: 7.05 లలిత సంగీతం: 7.20 చిత్రపీఠం: 7.50 ఆంగ్లం: 8.00 హిం. 8.02 విరామ సంగీతం: 8.05 మరాఠీ కార్యక్రమం: 8.35 సుగమ సంగీత్: 8.45 హిం. వా: 9.00 ఫిల్మీగానే: 9.15 ఉ. వా: 9.30 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం): 10.30 జనగణమన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. 1420 కిలోసై.

ఉదయం: 6.30 వందేమాతరం, మంగళధ్వని. విశ్వవిద్యాలయం: 6.55 విరామ సంగీతం: 7.02 ఆం. వా. 7.04 విరామ సంగీతము: 7.05 త. వా: 7.15 కె. ఎమ్. సుబ్రహ్మణ్యం: నాదస్వరం: 7.45 రేడియో న్యూస్‌రీల్: 8.00 హిం. వా: 8.10 ఆం. వా: 8.20 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 త. వా: 12.40 పాఠశాలలకు: 12.50 మెల్లిశై: 1.00 కార్యక్రమ వివరణ: 1.02 ఆం. వా: 1.04 పాశ్చాత్యసంగీతం: 1.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం: 6.00 మద్రాసు ఎ వలె: 6.30 పురాణకాలక్షేపం: 7.02 ఆం. వా: 7.04 కార్యక్రమ వివరణ: 7.05 త. వా 7.15 త్యాగరాజ ఉత్సవ కచేరి: 8.45 హిం: వా: 9.00 ఆం. వా: 9.15 స్పాట్‌లైట్: 9.30 యువ [illegible]: 10.30 పాశ్చాత్యసంగీతం: 11.30 జన గణ మన. ప్రసార సమాప్తి.

విశాలాంధ్ర

1972 జనవరి 6 గురువారం

ముజిబ్ విడుదల?

బంగ్లాబంధు షేక్ ముజిబుర్ రహమాన్‌ను బేషరతుగా విడుదల చేయనున్నట్లు పాక్ అధ్యక్షులు భుట్టో బహిరంగ ప్రకటన చేశాడు. అంతా సవ్యంగా జరిగితే, ముజిబుర్ రహమాన్ విముక్తి చెంది త్వరలోనే బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఉంటారు.

అంతా సవ్యంగా జరిగితే అనటానికొక కారణముంది.

ముజీబ్‌తో మరొకసారి తాను చర్చలు జరిపిన తర్వాతనే విడుదల అని భుట్టో ఒక షరతు విధించాడు. బహిరంగసభ ప్రకటన మినహా ప్రభుత్వ అధికార ప్రకటన ఏదీ రాలేదు. ఈ వారాంతంలోగా విడుదల జరగకపోవచ్చునని మరో వార్త.

క్షణానికొకమాట చెప్పటం భుట్టోకు కొత్తకాదు. బంగ్లాదేశ్ జాతిపిత ముజిబ్ విడుదలపై భుట్టో చేస్తున్న జాప్యం, పరస్పర విరుద్ధ ప్రకటనలు, భుట్టో నైచ్యానికి మాత్రమే తార్కాణం. బంగ్లాదేశ్ సమస్యపై బేరమాడేందుకు ముజిబ్ విడుదల నొక పాచికగా భుట్టో ఇప్పటికీ వాడుకుంటున్నాడని స్పష్టం.

సమైక్య పాకిస్తాన్ అనే శవానికి తిరిగి ప్రాణప్రతిష్ఠ చేయాలని భుట్టో వృథా ప్రయత్నం చేస్తున్నాడు. ముజిబ్‌ను జైలునుండి గృహ నిర్బంధంలోకి తరలించటం, రెండు, మూడు దఫాలు చర్చలు జరపడం ప్రస్తుతం పరస్పర విరుద్ధ ప్రకటనలు వెలువరించడమూ అంతా అందులో భాగమే.

తాము చేసిన తప్పులను క్షమించి మరచిపోవలసిందిగా బంగ్లాదేశ్ ప్రజలకు భుట్టో విజ్ఞప్తి చేస్తున్నాడు. బంగ్లాదేశ్‌లో పాక్ మూకలు ఎంతటి హత్యాకాండ జరిపాయో ఎన్ని రాక్షసకృత్యాలు చేశాయో పాకిస్తాన్ ప్రజలకు తెలిస్తే పాకిస్తాన్ ప్రజలు సిగ్గుతో తలవంచుకుంటారు. పాకిస్తాన్‌లో భాగంగా బంగ్లాదేశ్ కొనసాగాలని అడిగే నైతిక హక్కు కూడా తమకు లేదని గుర్తిస్తారు.

మిగతా దారుణాలన్నీ ఒకవంతు బంగ్లాదేశ్ మహిళల్లో 60 వేలు మందిని పాక్ సైనికులు అవమానించటమో, బలవంతంగా చెరచటమో, తదితర అమానుష కృత్యాలకు బలిచేయుటమో జరిగిందని బంగ్లాదేశ్ హోంమంత్రి ప్రకటించారు.

ఈ వాస్తవాన్ని ఇప్పటికైనా పాక్ ప్రజలకు భుట్టో తెలియజేస్తాడా? ప్రజాభిప్రాయం ప్రకారం తాను నడుచుకుంటాననే మాటకు భుట్టో ఏమైనా విలువ ఇస్తే, ఈ పని చేయాలి. అతని నిజాయితీకిది గీటురాయి.

పాపం. భుట్టో ఒక విచిత్రమైన సంకటంలో ఉన్నాడు. యాహ్యాఖాన్ ద్వారా అతనికి అధ్యక్ష పదవి, మార్షల్ లా పరిపాలనా బాధ్యత సంక్రమించాయి. ఆ దృష్ట్యా అతను పాక్ సైనిక యంత్రాంగంలో ఒక విభాగానికి ప్రతినిధి ఐతే గతసంవత్సరం ఎన్నికలలో మెజారిటీ సంపాదించిన పార్టీకి భుట్టో నాయకుడు కూడా. ఆయన అధ్యక్ష పదవికి ఎంతో కొంత అర్హతను సమకూర్చే ఏకైక అంశం ఇది.

ఈ రెంటిలో వేటిని భుట్టో వదలుకోలేకుండా ఉన్నాడు. యాహ్యాఖాన్‌ను సమర్థించలేడు. అతనిపై విచారణ జరిపించాలనే ప్రజా వాంఛకు తలవొగ్గలేడు. ఏమంటే అట్టి విచారణలో భుట్టో గత చరిత్ర కూడా బైటికివచ్చి తీరుతుంది. బంగ్లాదేశ్ హత్యాకాండలో భుట్టో బాధ్యత కూడా ప్రపంచానికి వెల్లడౌతుంది.

ఈ సంకటంలో నుండి బైటపడేందుకై భుట్టో కొన్ని చర్యలను చేపడుతున్నాడు. 22 గుత్త కుటుంబాల యాజమాన్య నిర్వహణను ప్రభుత్వ పరం చేశాడు. భూసంస్కరణలు అమలుజేస్తానని ప్రకటనలు చేస్తున్నాడు. తన చర్యలద్వారా కొంత ప్రజాపునాదిని సంపాదించుకో జూస్తున్నాడు.

కాని బంగ్లాదేశ్ పాకిస్తాన్‌లో భాగమన్న భ్రమ, భుట్టోకు వదలలేదు. కనుకనే ఈనాటికీ ముజిబుర్ రహమాన్‌ను “తూర్పు పాకిస్తాన్ నాయకుడు”గానే పేర్కొంటున్నాడు. ప్రపంచ ప్రజాభిప్రాయానికి తాను తలఒగ్గినట్లు భారత్ కూడా తలఒగ్గి పాక్ భూభాగంనుండి వైదొలగాలంటున్నాడు.

బంగ్లాదేశ్ ప్రభుత్వానికి, ముక్తివాహినికి సహాయకారిగానే భారత సేన బంగ్లాదేశ్‌లో ప్రవేశించింది. భారతసేనల ఉనికి ఇక అవసరంలేదని బంగ్లాదేశ్ ప్రభుత్వం తెలియజేసిన మరుక్షణంలో యావత్తు భారతసేన బంగ్లాదేశ్ నుండి నిష్క్రమిస్తుంది. ఈ విషయమై మాట్లాడే అవసరం భుట్టోకు లేదు.

“మునిగిపోతున్న నౌకను కాపాడాలని యత్నిస్తున్నాను” అని భుట్టో అంటున్నాడు. బంగ్లాదేశ్ ప్రత్యేక ఉనికిని గుర్తిస్తే, ఇప్పటికైనా పాకిస్తాన్ నౌకను భుట్టో కాపాడవచ్చు. అలా కాక బంగ్లాదేశ్ పాకిస్తాన్‌లో భాగమని, భారత్, పాకిస్తాన్‌పై దాడి చేసిందనీ, ఇంతకాలం ప్రచారం చేసిన అబద్ధాలనే ఇంకా వల్లిస్తూ కూచుంటే, భుట్టో నౌక మునిగిపోక తప్పదు.

ఎన్ని పరస్పర విరుద్ధ ప్రకటనలు వెలువడినా, ఏ ప్రపంచ ప్రజాభిప్రాయం వత్తిడి ఫలితంగా ముజిబ్ విడుదలపై భుట్టో బహిరంగ ప్రకటన చేశాడో, అదే ప్రపంచ ప్రజాభిప్రాయం ముజిబ్‌ను సురక్షితంగా నిర్బంధంనుంచి విడిపించి, ఈరోజు కాకపోతే రేపైనా ఢాకా చేర్చుతుంది ఆ విషయంలో సందేహం లేదు.

ఆటంకాలను అధిగమిస్తూ

ముందుకు సాగుతున్న బంగ్లాదేశ్

శ్రీ ప్రభాత్‌దాస్ గుప్తా

స్వాతంత్ర్యంకొరకు ఎంత వీరోచితంగా బంగ్లాదేశ్ పోరాడిందో, ఆ దీక్షతోనే మామూలు పరిస్థితి పునరుద్ధరణకు నేడు బంగ్లాదేశ్ పోరాడుతున్నది. ఈ 12 రోజులలో అది సాధించిన విజయాలు తక్కువేమీకావు.

ప్రభుత్వ ఆఫీసులు పనిచేస్తున్నాయి. తంతి-తపాలా సౌకర్యాలు పునరుద్ధరించారు. డిసెంబరు 16 వ తేదీవరకు స్వాతంత్ర్య పోరాటంలో 220 రైల్వే వంతెనలను గెరిల్లాలు ధ్వంసం చేశారు. ఇప్పటికి 186 వంతెనలను బంగ్లాదేశ్ ఇంజనీర్లు బాగుచేశారు.

ఆహార పదార్థాల ధరలు అగ్గిముఖం పట్టాయి. బియ్యం, కూరగాయలు, చేపలు, కోళ్ల ధరలు 30 నుండి 50 శాతంవరకు తగ్గాయి. ఫ్యాక్టరీ ఉత్పత్తి వరకు ధర మాత్రం యథాపూర్వంగానే వుంది. దీనికి కారణం, బంగ్లాదేశ్‌లోని ఫ్యాక్టరీలన్నీ పశ్చిమపాకిస్తానీయుల చేతుల్లోనే ఉండటం, వాటిని మూసివేసి పారిపోవటం జరిగింది.

జనవరి 1 వ తేదీనుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న బ్యాంకులు పనిచేయనారంభించాయి. కరెన్సీ నోట్లను ముద్రించే చర్యలను చేపట్టుతున్నారు.

ముఖ్యమైన నిర్ణయాలు

డిసెంబరు 24 వ తేదీన ఢాకాలో పనిచేయటం ఆరంభించిన నాటినుండి అతిముఖ్యమైన కొన్ని నిర్ణయాలను బంగ్లాదేశ్ ప్రభుత్వం చేసింది.

- పారిపోయిన యజమానుల ఫ్యాక్టరీలను, వ్యాపార సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. వీటి యాజమాన్య నిర్వహణలో కార్మికుల ప్రతినిధులు కూడ ఉంటారు. ఈ పరిశ్రమలన్నీ ప్రభుత్వ రంగానికి చెందుతాయి.
- 25 బిగాలవరకూ పన్నులనుండి మినహాయించారు. వ్యవసాయదారులకు అప్పులు చెల్లింపు లేకుండానే పంపుసెట్లు సప్లయ్ చేస్తున్నారు. ఆ విధంగా వ్యవసాయోత్పత్తి పెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నారు.
- అధికారభాషగా ప్రకటించిన బెంగాలీని అన్ని స్థాయిలలో వెంటనే ప్రవేశ పెట్టుతున్నారు.
- మార్చి 26 తరువాత జరిపిన పరీక్షలన్నీ చెల్లవని ప్రకటించారు. కుదించబడిన కోర్సు ఆధారంగా కొత్తగా పరీక్షలు జరుపుతారు. ఆ విధంగా స్వాతంత్ర్య పోరాటంలో ఆయుధాలు చేపట్టిన వేలాది విద్యార్థుల విద్యా భవిష్యత్తును బంగ్లాదేశ్ ప్రభుత్వం కాపాడింది.
- స్వాతంత్ర్య యోధులతో జాతీయ సైన్యాన్ని రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఆర్థిక పునర్నిర్మాణానికై బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత ప్రభుత్వ సహకారంతో ఒకవిధానాన్ని రూపొందిస్తున్నది. స్వీయావలంబన దాని [illegible], బంగ్లాదేశ్‌కు కొరతగా వున్న రంగాలలో భారత్, సోవియట్ తదితర దేశాలనుండి సహాయం పొందుతుంది.

విముక్తి పోరాట జ్వాలలో ఆవిర్భవించిన నూతన రాజ్యంయొక్క దీక్ష, ఆశయం అన్ని సందర్భాలలోను ఎలా వ్యక్తమవుతున్నదో ఒక ఉదంతం చూస్తే చాలు.

ఢాకా చేరుకున్న 24 గంటలలోనే ప్రభుత్వోద్యోగులను ఉద్దేశించి ప్రధాన మంత్రి తాజుద్దీన్ ప్రసంగిస్తూ బంగ్లాదేశ్ ప్రభుత్వం “[illegible]” ప్రభుత్వం కాదని, సాయుధ పోరాటంలో ఆవిర్భవించిన ప్రభుత్వమని, పాత బ్యూరోక్రటిక్ వైఖరి విడనాడి, అవసరమైతే ఎక్కువ గంటలు పనిచేయాలని ఉద్బోధించారు. “వేళసరి వేతనాలు క్రమబద్ధంగా ఇవ్వలేని పరిస్థితులలో కూడ మీరు అవసరం ఐతే పనిచేయటానికి సిద్ధమేనా?” అని తాజుద్దీన్ వేసిన ప్రశ్నకు 10 వేలమంది ఉద్యోగులు ముక్తకంఠంతో “సిద్ధమే”నని ప్రకటించారు.

డాక్టర్లు ఉచితంగా వైద్యం చేస్తున్నారు. అదే విధంగా మునిసిపల్ కార్మికులు కూడ ఓవర్‌టైమ్ పని చేస్తున్నారు.

క్లిష్ట సమస్యలు

ఈ నూతన అవకాశాలతో కొన్ని ప్రమాదకర లక్షణాలు కూడ గర్భితంగా ఉన్నాయి. ప్రజలలో విజృంభించిన ఉత్సాహాన్ని నిర్మాణాత్మకమైన తగిన సమయంలో సరైన ఫలితాలను పొందలేకపోతే, ఆ ఉత్సాహం ప్రమాదకరంగా పరిణమించవచ్చు. ప్రజల సమస్యలను పరిష్కరించటంలో నూతన నాయకత్వం విజ్ఞత శక్తి సామర్థ్యాలను ప్రదర్శించాలి.

శాంతి, భద్రతలను పునరుద్ధరించటం నేటి ప్రధాన సమస్య. ఢాకా నగరంలో తగిన సంఖ్యలో ఇప్పటికీ రజాకార్లు అల్ బదర్లు ఉన్నారు. వీరంతా రహస్యంగా వుంటున్నారు. అప్పుడప్పుడు తుపాకీ కాల్పుల మోతలు వినపడుతున్నాయి. వీరిని వెంటనే పట్టుకొనడం పెద్ద సమస్యగా ఉన్నది. కారణం బెంగాలీయేతర ముస్లిం ప్రాంతాలలో వీరు తలదాచుకుంటున్నారు.

స్వాతంత్ర్యయోధులకు చెందిన వివిధ సాయుధ గ్రూపులు ఉన్నాయి. ఆయుధాలను విసర్జించటానికి ఒక గ్రూపు నిరాకరించింది. ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన దానిప్రకారం వివిధ సాయుధ గ్రూపులన్నింటితో జాతీయ సైన్యాన్ని రూపొందించే కార్యక్రమాన్ని ఎట్టి మినహాయింపులు లేకుండా అమలుపరిస్తే ఈ జటిల సమస్య పరిష్కారమవుతుంది.

రెండవ పెద్ద సమస్య ఆర్థిక పునర్నిర్మాణం ఇప్పటికే ఈమార్గంలో కొన్ని చర్యలను చేపట్టారు. అయితే జాతీయ పునర్నిర్మాణానికై ఒక విస్తృత, సమన్వయ ప్రణాళికను రూపొందించవలసి ఉన్నది. ఈ ప్రణాళికలో మౌలిక విధానాలు ఏమిటనేది అత్యంత ప్రధానమైనది. ప్రజల అవసరాలు, భావాలను ప్రతిబింబించేదిగా ఆ ప్రణాళిక ఉండాలి. అంటే కార్మికులు, రైతులు, ఇతర కష్టజీవుల, మౌలిక ప్రయోజనాలను సంరక్షించేదిగా ఉండాలి.

స్నేహితులను ఎంచుకోవటం కూడ ఒక కీలక సమస్యే. ముఖ్యంగా పరిణామాన్ని బట్టి భారత్, సోవియట్ దేశాలతో బంగ్లాదేశ్ సుదృఢ సంబంధాలను నెరపుకొంటుంది. త్యాగాలతో, రక్తతర్పణతో అవి రూపొందిన ఈ స్నేహ బంధాలను బలహీన పరచే ఏ చర్యనైనా చేపట్టితే అది దేశం సర్వం [illegible] ప్రమాదకరం కావచ్చు.

శరణార్థుల పునరావాసం, నూతన విద్యా వ్యవస్థను నెలకొల్పటం, నూతన రాజ్యాంగాన్ని రూపొందించటం తదితర ముఖ్య కర్తవ్యాలను కూడ వెంటనే చేపట్టాలి.

ఐక్యత

కాని నేటి ప్రాథమిక కర్తవ్యం, విముక్తి పోరాటంలో వృద్ధిఅయిన ఐక్యతను (పార్టీలు, ప్రజలు) కాపాడటం, దృఢతరం చేయటం, జాతీయ ప్రభుత్వమనేది నేటి తక్షణ నినాదం కాకపోవచ్చు. అవామీ లీగ్‌లోని మెజారిటీ దీనికి సిద్ధం కాకపోవచ్చు. కాని ఇతర రంగాలలో ఈ ఐక్యతను బలపరచుకోవాలి.

విముక్తి పోరాటానికి సారథ్యం వహించిన అయిదు పార్టీలతో కూడిన సమాలోచన కమిటీని చురుకుగాను, శక్తివంతంగాను పనిచేయించాలి. దేశ పునర్నిర్మాణానికై ప్రజాశక్తిని వినియోగించేందుకు అన్ని స్థాయిలలోను అఖిలపక్ష కమిటీలను ఏర్పాటు చేయాలని సమాలోచన కమిటీ గతంలో చేసిన నిర్ణయాన్ని అమలుపరచవలసి వున్నది.

పోరాటంలో పశ్చిమ పాకిస్తాన్ సాయుధసైనికులు ఓడిపోయారు. కాని పశ్చిమపాకిస్తాన్ [illegible]. అమెరికా ఇంకా చురుకుగానే పనిచేస్తున్నది. తన కనుకూలంగా బహిరంగమద్దతుదారుల బృందాన్ని ఇప్పటికి సృష్టించలేదు కనుక, ప్రచ్ఛన్న పంథాను అమెరికా చేపట్టింది. బంగ్లాదేశ్ నాయకులలో భారత వ్యతిరేక భావాలను సృష్టించేందుకు ఢాకాలో అమెరికా ఏజెంట్లు నానాతంటాలు పడుతున్నారు. అవామీలీగ్‌ను విచ్ఛిన్నం చేయాలి. ఆ విధంగా అభివృద్ధికర పంథాలో పయనించకుండా అడ్డుకోవాలనేది అమెరికా పథకం.

దేశ భక్తియుత పార్టీలు, ప్రజలు సమైక్యంగా నిలబడి ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనాలి.

న్యూఏజ్ — జనవరి 2

బోట్స్వానాతో భారత్ దౌత్య సంబంధాలు

న్యూఢిల్లీ, జనవరి 4

బోట్స్వానాతో దౌత్య సంబంధాలు ఏర్పరచుకోవాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

జాంబియాలోని భారత హైకమిషనర్ శ్రీ వి. మత్తయి థామస్ తాత్కాలికంగా బోట్స్వానాకు కూడ హైకమిషనర్‌గా వ్యవహరిస్తాడు.

వాల్‌థీమ్ బాధ్యతల స్వీకారం

ఐక్యరాజ్యసమితి, జనవరి 4

ప్రపంచ సంస్థ ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కర్ట్ వాల్‌థీమ్ తన పదవీ బాధ్యతల నిర్వహణను నిన్నటి నుండి ప్రారంభించారు.

ఐక్యరాజ్య సమితి కార్యాలయానికి వచ్చిన డాక్టర్ వాల్‌థీమ్‌కు అధికారులు, పత్రికా విలేకరులు స్వాగతం చెప్పారు.

ఐక్యరాజ్యసమితి పట్ల తిరిగి విశ్వాసాన్ని కల్పించటమే తన ప్రధాన కర్తవ్యం అని, దానికొరకే ప్రయత్నం చేస్తానన్నారు.

ఆంధ్ర పేపరుమిల్లువర్కర్స్ యూనియన్ విజయం

12½ శాతం బోనస్ యిచ్చేందుకు మేనేజిమెంటు అంగీకారం

రాజమండ్రి, జనవరి 5

ఆంధ్ర పేపరు మిల్లు వర్కర్స్ యూనియన్ చేస్తూ వచ్చిన ఆందోళన, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జరిపిన సంప్రదింపుల ఫలితంగా 12½ శాతం బోనస్ యిచ్చేందుకు డిసెంబరు 27 న మేనేజిమెంటు అంగీకారానికి రావడంతో యూనియన్ విజయం సాధించింది.

1970-71 సంవత్సరానికి 20 శాతం బోనస్ యివ్వాలని యూనియన్ డిమాండ్ చేస్తూ ఆందోళన సాగించింది.

మిల్లుకు రు. 2 కోట్లకుపైగా లాభాలు వచ్చినా, బోనస్ యాక్టు ప్రకారం రు. 8 లక్షలు నష్టం వచ్చినట్లు మేనేజిమెంటు ప్రకటించింది. అందుచేత నాలుగు శాతంకన్నా బోనసు యివ్వజాలమని చెప్పింది.

బోనస్ లేబర్ కమిషనర్ వచ్చి కూడా 4 శాతం బోనస్‌కు, 4 శాతం ఎక్స్‌గ్రేషియాకు అంగీకరించవలసిందిగా యూనియన్‌కు చెప్పటం జరిగింది.

అయితే యూనియన్ చేస్తూ వచ్చిన ఆందోళన, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మేనేజిమెంటుతో సాగించిన సంప్రదింపుల ఫలితంగా డిసెంబరు 27 న ఒక అంగీకారం కుదిరి ఒప్పందం చేసుకోవటం జరిగింది. 12½ శాతం బోనస్ యివ్వటానికి మేనేజిమెంటు అంగీకరించింది.

ఒప్పందం మీద యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు చిట్టూరి ప్రభాకర చౌదరి, ఏ. వి. రమణయ్య సంతకాలు పెట్టారు.

శ్రీ చైతన్య కుట్రలు

సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ వర్కర్ల అసంతృప్తి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జనవరి 3

సోషలిస్టుపార్టీ సభ్యుడు, సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ చైతన్య అనుసరిస్తున్న ప్రజాతంత్ర వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చర్యలవల్ల ఆ యూనియన్ సభ్యులకు అసంతృప్తి ఏర్పడింది.

ఈ యూనియన్ వార్షిక మహాసభ గత డిసెంబరు 27, 28, 29 తేదీలలో కొద్ది సంఖ్యలో రైల్వే వర్కర్లు గల కర్నూలులో జరిగింది.

31659 మందికి ప్రాతినిధ్యంవహించే ఎన్నికైన 74 మంది (వీరిలో బ్రాంచీలనుండి ఎన్నికైనవారు ఇతర్త్రా ప్రతినిధులు అంటే ఎక్స్‌అఫీషియో సభ్యులువున్నారు) లో 65 మంది డెలిగేట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 25 మందితో యూనియన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 65 ప్రతినిధులలోని 25 మంది ఎక్స్‌అఫీషియో ప్రతినిధులు పాత కార్యవర్గ సభ్యులే.

సౌత్ సెంట్రల్ రైల్వే మండలంలో గల సికింద్రాబాదు, విజయవాడ, షోలాపూర్, హుబ్లీ డివిజన్లలో 48 బ్రాంచీలు వున్నాయి. ఇందులో 30 కన్నా తక్కువ బ్రాంచీలు మహాసభలో పాల్గొన్నాయి. మిగతా బ్రాంచీలు కొన్ని తమ ప్రతినిధులను ఎన్నుకోకపోవటంగాని, మరికొన్ని యూనియన్ ప్రధాన కార్యదర్శిచే అర్హత లేనివిగా ప్రకటించబడటంగానీ, మరికొన్ని ప్రధాన కార్యదర్శి వైఖరికి నిరసనగా తమ ప్రతినిధులను పంపకపోవటంగాని జరిగింది.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ చైతన్య డివిజన్ అయిన సికింద్రాబాదు లోని 18 బ్రాంచీలలో 9 బ్రాంచీలు మాత్రమే ఈ మహాసభకు తమ ప్రతినిధులను పంపాయి. ఇది శ్రీ చైతన్య నాయకత్వాన యూనియన్‌లో సాగుతున్న విచిత్రమైన ప్రజాస్వామ్యం.

మహాసభకు ముందు శ్రీ చైతన్య ప్రతి బ్రాంచీకి వెళ్ళి తన ప్రజాతంత్ర వ్యతిరేక చర్యలను వ్యతిరేకించే వారి నెవరినీ బ్రాంచి కార్యదర్శులుగా గాని, చైర్మన్‌లుగా గాని ఎన్నిక కావడానికి అనుమతివ్వలేదు.

విజయవాడ డివిజన్‌లో యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కె. ఎస్. ఎన్. మూర్తిని ఇందుకు వినియోగించారు.

శ్రీ చైతన్య, ఆయన అనుచరులు అనుసరిస్తున్న ఈ చర్యలవల్ల వర్కర్లు, ప్రత్యేకంగా యూనియన్ సభ్యులు విసుగుచెందారు. కేటగిరీల ప్రాతిపదికపై యూనియన్లు ఏర్పాటు చేసుకోవడానికి సుముఖంగా వున్నారు.

అమలాపురంసామిల్లు లాకౌటు రద్దుకై డిమాండ్

చిలకలూరిపేట, జనవరి 5

తూర్పు గోదావరిజిల్లా అమలాపురం సామిల్లు యజమానులు లాకౌటును ఉపసంహరించుకొని, పని వారిని తిరిగి పనులలో చేర్చుకోవలసిందిగా కోరుతూ చిలకలూరిపేట సామిల్లు వర్కర్సు యూనియన్ కార్యవర్గం తీర్మానించింది.

చిలకలూరిపేటలో దొంగిలించిన విగ్రహాలు స్వాధీనం

చిలకలూరిపేట, జనవరి 5

గుంటూరుజిల్లా నర్సరావుపేట తాలూకా చిలకలూరిపేట మెయిన్‌బజారులోని సీతారామస్వామి ఆలయంలో డిసెంబరు 22 వ తేదీన దొంగలుపడి 8 విగ్రహాలు తస్కరించారు.

చిలకలూరిపేట సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ హనుమంతరావు నాయుడు దొంగలను పట్టుకొని 5 విగ్రహాలను, 3 విగ్రహాల కరిగించిన ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. దొంగలకు నర్సరావుపేట జుడీషియల్ మేజిస్ట్రేటు రెండు సంవత్సరాల శిక్ష విధించారు.

దేశ సమైక్యత

శ్రీ పథక్ ఉద్ఘాటన

పానాజి, జనవరి 3

మన అంతరంగిక సమైక్యత పటిష్ఠంగా ఉన్నప్పుడే రక్షణ దళాలు మరింత శక్తితో పోరాడగలవని ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పథక్ నేడిక్కడ అన్నారు.

గోవా వాణిజ్య మండలి సమావేశంలో ఆయన ప్రసంగించారు. యుద్ధ సమయంలో పరిశ్రమల పాత్రను మెచ్చుకున్నారు.

పారిశ్రామికవేత్తలు తమ స్వంత లాభాలే కాక సామాజిక ప్రయోజనాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలని హితవులు పలికారు.

లేఖలు

పోస్టల్ అధికారుల దుర్నీతి

అయ్యా,

1971 నవంబరు 8వతారీఖున ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో పోస్టుమెన్, విలేజ్ పోస్టుమెన్, మెయిల్ గార్డుల కొరకు, ఆంధ్రా సర్కిల్‌లో ఖాళీలు వున్నట్లు, దరఖాస్తులు పెట్టదలచిన వారు రు. 2/- పోస్టల్ ఆర్డరు అప్లికేషన్‌కు జత పరచి ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి ద్వారా పంపించవలసిందిగా కోరారు.

ఆ ప్రకటనానుసారం అప్లికేషన్ పెట్టిన కొందరికి మాత్రమే ఇంటర్వ్యూ కార్డులు రావటం, చాలమందికి రాకపోవటం జరిగింది. ఎందువల్ల ఇంటర్వ్యూ పంపటం జరగలేదో కారణం తెలుపవలసిన బాధ్యత పోస్టల్ డిపార్టుమెంటుపై వున్నదని అధికారులు గుర్తించినట్లులేదు. రు. 2/- పోస్టల్ ఆర్డరుద్వారా పుచ్చుకున్న డబ్బు అప్లికేంట్సుకు తిరిగి ఇవ్వవలసిన బాధ్యత పోస్టల్ డిపార్టుమెంటుపై వుంది.

రు. 300 నుండి, రు. 500 వరకు ముట్టచెప్పగలిగిన వారికే ఇంటర్వ్యూ పిలుపు వచ్చినట్లు ఇప్పటి ప్రజలు అనుకుంటున్నారు. దీనిని గురించి ప్రభుత్వం విచారించగలదని పై విషమైన దుర్నీతికి అంతముంటుందని ఆశించవచ్చా?

ఇక పై ఇంటర్వ్యూకి పిలవని కారణం దరఖాస్తుదార్లకు తెలియపర్చగలరని భావించవచ్చా?

ఇట్లు,
ఒక బాధితుడు.

భీమడోలు సమితి బడ్జెట్ ఆమోదం

ఏలూరు, జనవరి 5

భీమడోలు సమితి అధ్యక్షులు శ్రీ వట్టి బంగారయ్య అధ్యక్షతన సమావేశమై 71-72 సంవత్సరానికి సవరించబడిన బడ్జెటును, 72-73 బడ్జెట్ అంచనాలను చర్చించి ఆమోదించారు.

1971-72 సంవత్సరానికి రు. 25,69400 రాబడి రాగలదని, రు. 26,32,700 ఖర్చు కాగలదని అంచనా వేశారు.

ప్రాథమిక విద్యకు	రు. 12,25,800
వ్యవసాయానికి	,, 3 83,800
ప్రజారోగ్యం	,, 1,23 400
రహదారులు	,, 1,63,000
సాంఘిక సంక్షేమం	,, 98,700
పశుసంరక్షణ	,, 60,000
పోషకాహారకార్యక్రమం	,, 62,700

రూపాయలు కేటాయించబడినవి.

త్యాళ్ళూరుసమితి బడ్జెటు ఆమోదం

త్యాళ్ళూరు, జనవరి 2

గుంటూరుజిల్లా త్యాళ్ళూరు పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం డిసెంబరు 29 న సమితి అధ్యక్షులు శ్రీ సూరంపాటి హనుమంతరావు అధ్యక్షతన జరిగింది.

మొదట ఓర్పుకల్లు, పాటిబండ్ల, మాదిపాడు, అంబడిపూడి గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు తర్వాత 1971-72 సంవత్సర బడ్జెటు 1972-73 అంచనాబడ్జెటులను బి. డి. ఓ. శ్రీ సి. ఎస్. బి. వి. నరసింహారావు ప్రవేశపెట్టగా, చర్చించి ఆమోదించారు.

1972-73 అంచనా బడ్జెటులో ఆదాయం రు. 40 80,675, ఖర్చులు రు. 32,08,200 చూపబడ్డాయి. వైద్యం, ప్రజారోగ్యానికి రు. 1,55,000, వ్యవసాయానికి రు. 1,04,000, పశుపోషణకు రు.30,000, స్త్రీ సంక్షేమానికి రు. 44,000, హరిజన, గిరిజన సంక్షేమానికి రు. 5,70,780, బావులకు రు. 93,500, ప్రాథమిక విద్యకు రు. 8,73 000, రసాయనిక ఎరువుల సరఫరాకు రు. 5,00,000 సవరణబడ్జెటునందు కేటాయించబడింది.

సమితి సభ్యులంతా దేశరక్షణనిధికి ఆ రోజు దినభత్యం సమితి సిబ్బంది ఒక రోజు వేతనం అప్పటికప్పుడు అందచేశారు. సమితి తరపున ప్రజలనుండి రు. 10 614 వసూలుచేసి రక్షణ నిధికి విరాళంగా యిచ్చేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు.

చేనేత సంఘ బ్రాంచి షోరూం ప్రారంభం

విజయనగరంలో

విజయనగరం, జనవరి 5

విజయనగరంలో ఆంధ్ర చేనేత సంఘం బ్రాంచి షోరూంను పార్లమెంటు సభ్యులు శ్రీ పి. వి. రాజు డిసెంబరు 30 న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ రాజు మాట్లాడుతూ, సహకార సంస్థలలో ప్రజలు పెట్టుబడులు [illegible]. సభకు అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ అప్పసాని అప్పన్నదొర ఈ సంస్థ ప్రజలకు అందుబాటులో వుంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు కూడా ఈ సంస్థలను ప్రోత్సహించాలన్నారు. ఆంధ్ర చేనేత సంఘం కోశాధికారి శ్రీ కాశీ భవనరాజు సభను ప్రారంభించారు.

వ్యాఖ్యలు-విమర్శలు

శ్రీమాన్ సుబ్రహ్మణ్యం శల్యసారథ్యం!

ప్రణాళికా శాఖామంత్రి చిదంబరం సుబ్రహ్మణ్యం, ఇటీవల డాలర్ విలువ తగ్గించబడిన సందర్భంలో రూపాయి విలువను కూడా తగ్గించాలని గట్టిగా వాదించినట్లు ఇప్పుడు నెమ్మది నెమ్మదిగా బైట పడుతూంది.

1966 లో అమెరికా సలహాతో రూపాయివిలువ తగ్గించడానికి శ్రీ అశోక మెహతా మొదలైన వారితో పాటు శ్రీ సుబ్రహ్మణ్యం కూడా ఒక ముఖ్య కారకుడన్న విషయం పాఠకులకు జ్ఞప్తి యుండవచ్చు. అప్పుడు రూపాయి విలువ తగ్గించడంవలన భారత ఆర్థిక వ్యవస్థ ఎంత గండరగోళానికి లోనైనది అందరికీ తెలిసిందే.

ఇప్పుడు సరిగా భారతదేశం పాకిస్తాన్‌యుద్ధంపై [illegible] సమయంలో పాకిస్తాన్ పక్షాన అమెరికా నిలబడి, అనేక విధాల మద్దతు యిచ్చి బంగ్లా విముక్తి పోరాటాన్ని నాశనం చేయడానికి యత్నించుతున్న సమయంలో మన రూపాయి విలువను, డాలర్ విలువతో పాటు తగ్గించుకుంటే మన ఆర్థిక పరిస్థితి అల్లకల్లోలం అవడమేగాక రాజకీయంగా అమెరికా వత్తిడికి లొంగిపోవడమే జరిగేది. భారతదేశం తన ఆత్మగౌరవాన్ని కోల్పోయేది.

శ్రీ సుబ్రహ్మణ్యం రూపాయి విలువను తగ్గించాలని గట్టిగా పట్టుపట్టాడంటే అది భారతప్రయోజనాలకు [illegible] ద్రోహం చేయడానికి తలపెట్టడం తప్ప వేరుకాదు. ఇటువంటి శల్యసారథ్యానికి శ్రీ సుబ్రహ్మణ్యం ఎందుకు తలపడ్డాడు? అమెరికా ప్రభుత్వ భక్తులలో శ్రీ సుబ్రహ్మణ్యం ఒకడు.

ఇది అనేక విషయాలలో స్పష్టంగా వెల్లడవుతూంది.

బంగ్లాదేశ్ విముక్తి పోరాటానికి భారత సహాయం చేయుటంతో, పాకిస్తాన్ దాడిని తిప్పికొట్టడానికి విజృంభించటంతో గంగవెడలెత్తిన అమెరికా సామ్రాజ్యవాదులు భారతదేశానికి ఆర్థిక సహాయం నిలిపి వేస్తున్నట్లు ప్రకటించారు. అమెరికాకు తొత్తు ప్రభుత్వం, జపాన్ కూడా అదేవిధంగా ప్రకటించింది. ఆత్మగౌరవంగల ఏ దేశమైనా ఇందుకు చెంప పెట్టుగా ఏమి చెప్పాలి? మీ బెదిరింపులతో కూడిన సహాయం మాకక్కరలేదు. మీ బెదిరింపులకు, వత్తిడులకు మేము లొంగేదిలేదు, అని చెప్పాలి.

భారత ప్రజలందరికీను అమెరికా పట్ల అటువంటి ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. ప్రధాని ఇందిరాగాంధి భారత ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించుతూ మీ బెదిరింపుల సహాయం మాకక్కరలేదని అమెరికాకు ఖండితంగా చెప్పడం జరిగింది. ప్రణాళికా సంఘ సమావేశంలో కూడా ప్రధాని ఇదే అభిప్రాయం వెలిబుచ్చారు. అమెరికా యిచ్చే సహాయంతో నిమిత్తం లేకుండానే ప్రణాళిక వ్యయాన్ని అంచనాలను తయారు చేయవలసినదని స్పష్టం చేశారు. విదేశాలను బిచ్చమెత్తడం తగ్గించి స్వీయావలంబనకు కృషి చేయాలన్నారు. కాని యిందుకు పూర్తి విరుద్ధంగా అమెరికానుండి ధారాళంగా సహాయం లభించితేతప్ప మన ప్రణాళికలు ముందుకు సాగవని సిద్ధాంతాన్ని మన ప్రణాళికా మంత్రిగారు గట్టిగా పట్టుకొని కూర్చున్నారు.

భారతదేశానికి సహాయం నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రకటించిన తరువాత ప్రణాళిక గురించిన మధ్యంతర పరిశీలనలో ఈ విదేశీ సహాయం నిలిపివేత “స్వల్ప కాలికమేనని” అంచనా వేశారు. అందుచేత వచ్చే రెండుసంవత్సరాల ప్రణాళికకు మరింత ఎక్కువ విదేశీ సహాయంమీద ఆధారపడి ఉండేవిధంగా అంచనాలు. పథకాలు తయారుచేశారు.

నాల్గవ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలకు ఏడాదికి రు. 780 కోట్లమేరకు విదేశ సహాయంమీద ఆధారపడితే, శ్రీ సుబ్రహ్మణ్యం ఇప్పుడు ప్రణాళికా [illegible] సంవత్సరాలకు ఏడాదికి రు. 1100 కోట్ల వరకు విదేశీ సహాయం కావాలని అంచనాలు తయారు చేశారు. దీని అర్థం ఏమిటి? అమెరికాను కాళ్ళావేళ్ళాపడి బ్రతిమిలాడి సహాయంతెచ్చుకోవాలనే కదా? శ్రీ సుబ్రహ్మణ్యం కావాలని రాబోయే సంవత్సరాలలో దిగుమతులను, ఎగుమతులను ఎక్కువ అంచనావేసి ఈ లెక్కలు తయారు చేశాడని ఒక పత్రిక బైటపెట్టింది.

ఈ విధంగా తప్పుడు లెక్కలు తయారుచేయటానికి ఒక ప్రణాళికా సంఘ సభ్యుడు అభ్యంతరం పెట్టగా విదేశీ సహాయం ఎక్కువగా అడగటానికి ఇటువంటి తప్పు లెక్కలు అవసరమేనని ప్రణాళికా సంఘంలోని ప్రపంచబ్యాంకు ప్రతినిధి చెప్పాడట.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రణాళికా సమితి సమావేశంలో విదేశీ సహాయం మీద ఆధారపడకుండానే అంచనాలు తయారుచేయాలని ఖండితంగా చెప్పిన తరువాత శ్రీ సుబ్రహ్మణ్యం [illegible] యీ సమావేశ నిర్ణయాలను అంచనా వేసేపత్రంలో అడుగున మరికొంత సమాచారం చేర్చారు. అందులో యిలా ఉంది: “భారతదేశానికి విదేశాలనుండి లభించే సహాయం ఏమీ తగ్గకుండా తగు చర్యలు తీసుకుంటానని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు నాతో చెప్పాడు.”

ప్రపంచ బ్యాంకు ద్వారా అమెరికా సహాయం తగ్గకుండా చేయాలని శ్రీ సుబ్రహ్మణ్యం తహ తహ లాడుతున్నారని దీని అర్థం.

అమెరికా కాలితో తన్నితే ఆ కాలునే పట్టుకొనే బాపతు మన [illegible] శ్రీ సుబ్రహ్మణ్యం వైఖరి నిదర్శనం, విదేశీ సహాయంతో నిమిత్తం లేకుండా మన దేశం స్వావలంబనకు కృషిచేయాలనే విధానానికి విరుద్ధం.

ప్రణాళికా సంఘంలో శ్రీ సుబ్రహ్మణ్యం వంటి ప్రచ్ఛన్న అమెరికా భక్తుల శల్యసారథ్యం ఇంకా ఎన్నాళ్ళు?

పంజాబ్‌లో కమ్యూనిస్టు పార్టీతో కాంగ్రెసు సర్దుబాట్లు

కాంగ్రెసుపార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో నిర్ణయించినట్లు వార్త

న్యూఢిల్లీ, జనవరి 4

రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో భారత కమ్యూనిస్టుపార్టీతో సమంజసంగా సీట్ల సర్దుబాట్లను కుదుర్చుకొనే అవకాశాన్ని పంజాబ్ కాంగ్రెసు పరిశీలించగలదని పార్టీ వర్గాలు నేడిక్కడ తెలియజేశాయి.

కాంగ్రెస్‌పార్టీ కేంద్రఎన్నికలకమిటీ సమావేశంలో యీ నిర్ణయం తీసుకొనబడింది. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ యీ సమావేశానికి హాజరయ్యారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకులతో సీట్ల సర్దుబాట్లపై చర్చలు జరప వలసిందని పంజాబ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జైల్‌సింగ్‌ను సమావేశం కోరింది.

రాష్ట్ర కాంగ్రెసు ఆఫీసుబేరర్లలో కొంత మంది పార్టీ పనినే నిర్వహించాలని, ఎన్నికలలో పోటీ చేయకూడదని యీ సమావేశం నిర్ణయించింది.

ఎన్నికలలో పోటీ చేయవలసిన ఆఫీసు బేరర్ల ఎన్నిక సమస్యను రాష్ట్ర పార్టీకి వదలివేయాలని నిర్ణయించింది.

సమావేశం దాదాపు మూడు గంటలసేపు జరిగింది. యువకులకు మరింత అవకాశాన్ని యివ్వాలని నిర్ణయించింది.

విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శంకర దయాళ్ శర్మ, కేంద్ర ఆరోగ్య మంత్రి ఉమాశంకర దీక్షిత్, పంజాబ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జైల్ సింగ్ సమావేశానికి హాజరయినవారిలో వున్నారు.

వేలం నోటీసు

అనంతపురం ఫారెస్టు డివిజన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునదేమనగా 1972-73 సం॥ నకు గాను అనంతపురం డివిజన్‌లోని వంట చెఱకు కూపులు తాటి చెట్లు మరియు గుత్తి రేంజిలోని రేంజెక్కయును 1972-75 సం॥ నకు గాను అనంతపురం డివిజన్‌లోని తంగేడు చెక్క, రూసగడ్డిని అనంతపురంజిల్లా ఫారెస్టు ఆఫీసు వారివే అనంతపురంలోని అసిస్టెంటు రేడియో ఇంజనీరువారి ఆఫీసు ఆవరణమునందు 21.2.1972 వదీన ఉదయం 11 గంటలకు బహిరంగంగా వేలం వేయబడును. ఇతర వివరములు అనంతపురం జిల్లా ఫారెస్టు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

బి. మహమ్మద్ అక్బర్,
జిల్లా అటవీ శాఖాధికారి,
అనంతపురం.

ఎన్నికల సర్దుబాట్లు

చంద్రజిత్ యాదవ్ వివరణ

పాట్నా, జనవరి 4

వచ్చే ఎన్నికల సందర్భంగా, జాతీయ స్థాయిలో తమ పార్టీ ఏ ఇతరపార్టీతోనూ ఎన్నికల సర్దుబాట్లు చేసుకోదని, అయితే భావసారూప్యంగలపార్టీలతో స్థానికస్థాయిలో సర్దుబాట్లు చేసుకోవచ్చునని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ నేడిక్కడ చెప్పారు.

దర్భాంగా నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించడానికి బయలుదేరిన శ్రీ యాదవ్ నేడిక్కడ విమానాశ్రయంలో ఆగినప్పుడు విలేకరులతో పై విధంగా అన్నారు. దర్భాంగా నియోజకవర్గానికి విదేశీ వాణిజ్యమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా పోటీ చేస్తున్నారు.

కొత్త శాసనసభల్లోకి సాధ్యమైనంత ఎక్కువమంది యువకులను పంపించడానికి తమ పార్టీ ప్రయత్నిస్తుందని ఆయన చెప్పారు.

రాజస్థాన్

జైపూర్, జనవరి 4

వచ్చే శాసనసభ ఎన్నికల సందర్భంగా, రాజస్థాన్ కాంగ్రెస్‌లో తీవ్రమైన మార్పులు ప్రవేశపెట్టడం జరగవచ్చునని తెలుస్తున్నది.

రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాను మైసూర్ గవర్నర్‌గానూ, మాజీమంత్రి శ్రీ మధుర్ దాస్ మాథుర్‌ను నేపాల్‌లో భారత్ రాయబారిగానూ నియమిస్తారని తెలుస్తున్నది. అలాగే మరి కొంతమంది ప్రముఖ కాంగ్రెస్ నాయకులు కూడా ఎన్నికల రంగం నుంచి నిష్క్రమిస్తారని రాజస్థాన్ కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

జిల్లా కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీలు

జనవరి 10 లోగా ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 4

జిల్లా పార్టీ అడ్‌హాక్ కమిటీలు జనవరి పదవ తేదీలోగా ఏర్పాటవుతాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

రాష్ట్ర పార్టీ సమస్యలపై కేంద్ర నాయకులతో సంప్రతింపులు జరిపేందుకై ఆయన న్యూఢిల్లీ వచ్చారు.

ఎన్నికల నిర్వహణపై సేన్‌వర్మ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 5

ఎన్నికల కార్యక్రమం ప్రకారం పంజాబ్, జమ్మూ-కాశ్మీర్, మేఘాలయ, త్రిపుర, గోవా, డయ్యూ, డామన్, ఢిల్లీలలో మార్చి 11 వ తేదీన ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల కమీషన్ ప్రధానాధికారి శ్రీ సేన్‌వర్మ నిన్న ఇక్కడ చెప్పారు.

మహారాష్ట్రలో మార్చి 5, 7, 9 తేదీలలో, మధ్యప్రదేశ్‌లో మార్చి 8, 11 తేదీలలో, గుజరాత్‌లో మార్చి 5, 8 తేదీలలో మైసూరులో మార్చి 5, 9 తేదీలలో, మణిపూర్‌లో మార్చి 5, 8, 11 తేదీలలో, హిమాచల్‌ప్రదేశ్‌లో మార్చి 9, 11 తేదీలలో ఎన్నికలు జరుగుతాయి.

రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎలాంటి సిఫారసులు అందని దృష్ట్యా, అస్సాం, రాజస్థాన్‌లలో ఎన్నికలు జరిగే తేదీలను ఎన్నికల కమిషన్ నిర్ణయించలేదు.

రాష్ట్రపతి పాలన క్రిందవున్న రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో ఎన్నికలు నిర్వహించవలసిందిగా రాష్ట్రపతినుండి ఇంతవరకు ఎలాంటి ఆదేశాలు రాలేదని శ్రీ సేన్‌వర్మ తెలియజేశారు.

దేశంలోని అన్ని రాష్ట్రాలలో మార్చి 11 నాటికి ఎన్నికలు పూర్తి అవుతాయని ఆయన తెలియజేశారు. ఆదేరోజున ఓట్ల లెక్కింపు ప్రారంభమౌతుందన్నారు. మార్చి 11 రాత్రినుండే ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని చెప్పారు.

త్రివిధ దళాలపై ప్రత్యేక స్టాంపులు

న్యూఢిల్లీ, జనవరి 5

ఇటీవల పాకిస్తాన్‌తో జరిగినయుద్ధంలో వీరోచిత పాత్ర నిర్వహించిన త్రివిధ సైనిక బలాల పట్ల గౌరవ సూచకంగా తంతి తపాలాశాఖ కొన్ని స్టాంపులను విడుదల చేయబోతున్నది. కాల్బలం, నావికా దళం, వైమానికదళాలపై వేర్వేరుగా స్టాంపులు విడుదల చేస్తారు.

సిండికేట్ నాయకులపై విమర్శ

అహమ్మదాబాద్, జనవరి 4

ఇటీవల మూకుమ్మడిగా కాంగ్రెస్‌లో చేరిపోతున్న సిండికేట్ నాయకుల వైఖరిని ప్రస్తావిస్తూ వారు కాంగ్రెస్ సిద్ధాంతాలపై నమ్మకంతో కాంగ్రెస్‌లో చేరడం లేదని, కాంగ్రెస్‌లోని సోషలిస్టు శక్తులను గందరగోళపరచేందుకు, తమ స్వార్థ ప్రయోజనాలు సాధించుకునేందుకు చేరిపోతున్నారని కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు, గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు అయిన శ్రీ ఇందూలాల్ యాగ్నిక్ నేడిక్కడ విమర్శించారు.

మద్రాసులో సింప్సన్ కార్మికుల ప్రదర్శన

మద్రాసు, జనవరి 4

సింప్సన్ గ్రూపు కంపెనీలకు చెందిన వేలాది కార్మికులు నేడు రాజభవన్‌కు ప్రదర్శనగా వెళ్ళి గవర్నర్ కె. కె. షాకు మెమొరాండం సమర్పించారు

ప్రదర్శనలో పాల్గొన్న కార్మికులు ఐదు వేలకు పైగా వుంటారని యు. ఎన్. ఐ. తెలుపుతోంది

కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంతోసహా అందుకు సంబంధించిన వారందరితోనూ సంప్రదిస్తానని గవర్నర్ హామీ యిచ్చినట్లు సంయుక్త కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీ ఎస్. ఎం. మణివర్మ తరువాత పత్రికలవారికి చెప్పారు.

తాను స్వయంగా ట్రేడ్ యూనియనిస్టు అయినందువల్ల సమస్యలన్నీ సమగ్రంగా తనకు తెలుసునని, అందువల్ల సమస్యను అన్ని దృక్కోణాలనుండి పరిశీలిస్తానని గవర్నర్ హామీ యిచ్చారని శ్రీ వర్మ చెప్పారు.

సింప్సన్ గ్రూపు కంపెనీలలో డి.ఎం.కె. నాయకత్వాన గల కంపెనీ కుదుర్చుకున్న ఒప్పందం రద్దుకావాలనీ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి రాజీనామా చేయాలనీ, అణచివేత చర్యలు అంతంకావాలని ప్రదర్శకులు నినాదాలిచ్చారు.

సింప్సన్ గ్రూపు కంపెనీల సిబ్బంది, కార్మికుల యూనియన్ నాయకుడుగా చలామణి అవుతున్న శ్రీ కట్టర్ గోపాల్ రాజీనామా చేయాలనీ, తన బాధ్యతలను నిర్వర్తించలేని కార్మికునిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవచ్చునని మేనేజిమెంటుకు సర్వాధికారాలిస్తూ శ్రీ కట్టర్ గోపాల్ సంతకం చేసిన ఒప్పందంలోని నిబంధన సస్పెన్షన్‌లో పెట్టాలనీ, రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరిపి, ఎన్నికైన యూనియన్ ప్రతినిధులతో మేనేజిమెంటు తిరిగి సంప్రదింపులు జరపాలని మెమొరాండంలో కార్మికులు డిమాండ్ చేశారు.

శ్రీ కట్టర్ గోపాల్ మేనేజిమెంటుతో కుదుర్చుకున్న ఒప్పందంలోని ఈ క్రింది నిబంధనలకు అభ్యంతరం చెబుతూ కార్మికులు సమ్మె చేస్తున్నారు.

1. గతంలో జరిగిన అత్యధిక ఉత్పత్తి 150 శాతం. ప్రతి కార్మికునికి కనీస ఉత్పత్తిగా వుండాలి. ఇది సాధించని విషయంలో క్రమశిక్షణా చర్యలు తీసుకొని ఒప్పందంలో కార్మికులకు ప్రకటించిన సౌకర్యాలన్నింటిని ఉపసంహరించుకునే సంపూర్ణ అధికారం మేనేజిమెంటుకు వుంటుంది.

2. 1968 లో కంపెనీ లాకౌట్ ప్రకటించిన దానికి నష్టపరిహారంగా 24 వారాల తమ సెలవుల్లో మామూలు జీతంపై కార్మికులు పని చేయాలి.

సెలవు రోజుల్లో కూడా మామూలు జీతంపై పనిచేయడం కార్మికుల హక్కులకు విరుద్ధమైనందువల్ల ఒప్పందంలోని యీ అంశాన్ని కార్మికులు వ్యతిరేకిస్తున్నారు.

3. సింప్సన్ గ్రూపులోని ఏ కంపెనీలోనైనా వర్కర్స్‌ను రిట్రెంచ్ చేసే అధికారం మేనేజిమెంటుకు ఉంటుంది.

ఈ ఒప్పందంలోని అంశాలపై విచారణ జరిపిస్తానని గవర్నర్ అన్నారు. మెజారిటీ వర్కర్లు దీనికి వ్యతిరేకంగా వున్నందువల్ల దానిపై విచారణ జరిపించే అవసరం లేదని గవర్నర్‌కు శ్రీ మణివర్మ స్పష్టం చేశారు.

కార్మికుల విడుదల

సమ్మె సందర్భంగా అరెస్టు అయిన కార్మికులందరినీ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నేటి రాత్రి ఒక ఉత్తర్వు జారీ చేసింది.

కార్మికుల యిబ్బందులను పరిశీలించడానికి ఏక సభ్య విచారణ కోర్టుకు మద్రాసు హైకోర్టుకు చెందిన న్యాయమూర్తి కె. మహాజన్‌ను ప్రభుత్వం నియమించింది.

మేనేజిమెంట్‌తో సమ్మక్కైన డి.ఎం.కె. నాయకత్వానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రకటించింది.

సింప్సన్ గ్రూపు కంపెనీలను అత్యవసర సర్వీసులుగా ప్రకటించడానికిగాను దేశ రక్షణ చట్టాన్ని వినియోగించిన ప్రభుత్వ చర్యను డి. ఎం. కె. ఏతర యూనియన్లు సవాల్ చేశాయి.

సింప్సన్ కార్మికుల నుద్దేశించి తాను చేసిన ప్రసంగాన్ని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి తప్పుడు అర్థం చేసుకున్నారని కేంద్ర ఉక్కు శాఖా మంత్రి శ్రీ కుమారమంగళమ్ తన విచారాన్ని వ్యక్తం చేశారు.

కార్మికుల, జాతి ప్రయోజనాల కనుగుణంగా ఈ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలనే అభిప్రాయాన్ని వెల్లడించానని శ్రీ కుమారమంగళమ్ అన్నారు.

మేనేజిమెంటుతో కుదిరిన ఒప్పందాన్ని జాగ్రత్తగా పరిశీలించినచో, వర్కర్లు ఎందుకు దీనిని రద్దుచేయాలని కోరుతున్నారో అర్థమౌతుందని ఆయన అన్నారు.

త్వరలో ఉన్నతాధికార కమిటీ సమావేశం

తెలంగాణా సమస్యపై

న్యూఢిల్లీ, జనవరి 4

తెలంగాణా సమస్యపైన ఉన్నతాధికార పరిశీలనా కమిటీ సమావేశాన్ని ప్రధాని శ్రీమతి గాంధీ ఏర్పాటు చేస్తున్నారని నేటి రాత్రి యిక్కడ తెలియవచ్చింది.

నేటి ఉదయం ప్రధానితో చర్చలు జరిపిన సందర్భంగా ఆ సమావేశానికై రాష్ట్ర పరిశ్రమల మంత్రి, తెలంగాణా ప్రాంతీయ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు ప్రధానిని కోరినట్లు తెలుస్తున్నది.

ఈ కమిటీ మూడవ సమావేశం మే 1 వ తేదీన జరిగింది. అర్ధ సంవత్సరానికి బదులుగా మూడు మాసాల కొకసారి కార్యకలాపాలను సమీక్షించాలని సమావేశం నిర్ణయించింది.

తెలంగాణా ప్రాంతం సమస్యలపట్ల కేంద్ర ప్రభుత్వ దృష్టి నిరంతరం ఉండడానికిగాను ప్రధాని ఆధ్వర్యాన ఈ పరిశీలన జరుగుతున్నది.

తెలంగాణా వ్యక్తి ముఖ్యమంత్రిగా పదవిలో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఏర్పాటుతో తెలంగాణాకు సంబంధించి కొన్ని రాజకీయ సమస్యలు పరిష్కారమయ్యాయి.

విజయవాడ పౌరులకు విజ్ఞప్తి

★ క్రొత్త, పాతల సీజను వచ్చినది గనుక క్రొత్త బియ్యం కల్తీ లేకుండా నమ్మకమైన పాత బియ్యం మా వద్ద లభించును.
★ ఇంటి వద్ద మహిళలు తమ అమూల్యమైన కాలమును వృధా పరచి బియ్యం బాగుచేసుకోవలసిన శ్రమ లేకుండా పరిశుభ్రముగా బాగుచేయబడినవి లభించును.
★ విజయవాడ పరిసర ప్రాంతములలో ఎచ్చటికైనను 73704 వ నెంబరుకు ఫోన్ చేసిన వెంటనే 10 నిమిషములలో ఆటో రిక్షాలో స్వల్ప ఛార్జీలతో బియ్యం హోమ్ డెలివరి చేయబడును.
★ వివాహాది శుభకార్యములకు, డిన్నరు పార్టీలకు, కాలేజీ, హైస్కూళ్ళ వ॥ హాస్టళ్ళకు పరిశుభ్రముగా బాగుచేయబడిన బియ్యం సప్లయిచేయుట మా ప్రత్యేకత.
★ మరియు నమ్మకమైన దంపుడు బియ్యం కూడా లభించును.

శ్రీ విజయ రైస్ కంపెనీ,
గవర్నరుపేట, విజయవాడ-2
మరియు విజయలక్ష్మి రైసు స్టోర్సు
బంగారా బేతింగ్ ఘాట్ రోడ్, కృష్ణలంక, విజయవాడ.


అమృతాంజన్ గ్రైప్‌మిక్చర్
పాప ఆరోగ్యానికి, సంతోషానికి దివ్యామృతం.
అజీర్ణం, వాయువు, కలతనిద్ర, వాంతులు, విరేచనాలవంటి బాధలు వెంటనే తగ్గిపోతాయి. ఆకలి, జీర్ణశక్తి బాగా ఉంటాయి. పాపాయి ఆరోగ్యం బాగుపడుతుంది.
అమృతాంజన్ లిమిటెడ్
FDS AG 1660 TEL A

భారత్ - బంగ్లాదేశ్‌ల మధ్య త్వరలో నౌకా సర్వీసులు

ఢాకా, జనవరి 4

భారత-బంగ్లాదేశ్‌ల మధ్య త్వరలో నౌకా సర్వీసులను సింధియా స్టీమ్ నౌకా కంపెనీ పునరుద్ధరించనున్నది.

ఈ విషయాన్ని కంపెనీ జనరల్ మేనేజర్ బంగ్లాదేశ్ తాత్కాలిక అధ్యక్షుడు సయ్యద్ నజ్రుల్ ఇస్లాంతో చర్చల అనంతరం వెల్లడించారు.

ఈ చర్చలలో బంగ్లాదేశ్ కమ్యూనికేషన్ల మంత్రి షేక్ అబ్దుల్ అజీజ్, బంగ్లాదేశ్ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

1965లో పాకిస్తాన్‌తో శతృత్వం అనంతరం రద్దు అయిన నౌకా సర్వీసు పునరుద్ధరణపై సవివరమైన చర్చలు జరిగాయని కంపెనీ జనరల్ మేనేజరు తెలిపారు.

స్టీమర్లు రావడానికి అనుగుణంగా దాల్నా, చిట్టగాంగ్ రేవులు రూపొందగానే రవాణా ప్రారంభమవుతుందని కమ్యూనికేషన్ల మంత్రి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో 150 స్థానాలకు జనసంఘ్ పోటీ

హైదరాబాద్, జనవరి 5

వచ్చే రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో తమ పార్టీ దాదాపు 150 స్థానాలకు పోటీచేస్తుందని రాష్ట్ర జనసంఘ్ అధ్యక్షులు శ్రీ సూర్యప్రకాశరెడ్డి నేడిక్కడ పత్రికా సమావేశంలో వెల్లడించారు.

109 నియోజక వర్గాలకు సంబంధించి తుది నిర్ణయాలు తీసుకున్నామని, మిగతా 40-50 నియోజకవర్గాల విషయమై త్వరలోనే తుదినిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో 100 స్థానాలకు, తెలంగాణా ప్రాంతంలో 50 స్థానాలకు తమ పార్టీ పోటీచేస్తుందని ఆయన తెలిపారు.

ఈ దఫా ఏ ఇతర పార్టీతోనూ తాము ఎన్నికల పొత్తు పెట్టుకోమని ఆయన అన్నారు.

"మహా తరకూటమి"ని పునరుద్ధరించే ప్రతిపాదన ఏదీ లేదని ఆయన మరో ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

అత్యవసర పరిస్థితిని ఎత్తివేయాలని, ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మంత్రివర్గం రాజీనామా చేయాలని ఆయన కోరారు.

మన పిల్లలు మనమీద ఆధారపడతారు
అవును, మనం వారిని శ్రద్ధగా చూడాలి. పిల్లల పెంపకం మన బాధ్యత. పోషకాహారం, మంచి దుస్తులూ, విద్య వారి హక్కు. పెరిగి పెద్దవారయినప్పుడు మంచి ఉద్యోగానికి కూడా వారికి హక్కు ఉండాలి.
ఎక్కువ మంది పిల్లలు ఉన్నట్టయితే, ఈ నిత్యావసరాలు, సదుపాయాలు మనం కల్పించగలమా? కల్పించలేము! దీనికి ఒకటే సమాధానం—
కుటుంబం ఎంత చిన్నదయితే, ఇంట్లో ప్రతి బిడ్డకూ అంత శ్రద్ధ, ప్రేమ లభిస్తాయి.
ఉచితంగా సలహా సహాయాలకు కుటుంబ నియంత్రణ కేంద్రం సందర్శించండి.
davp 71/373 TE


51-6100
టివియస్ రిట్రెడింగ్
మీ టైరులకు సరికొత్త కళ
సరికొత్త మనుగడ ఇస్తుంది
టివియస్ రిట్రెడులు బాగా అందంగా వుంటాయి—కాని రిట్రెడింగులో మేము తీసుకొనే శ్రద్ధ జాగ్రత దానిని అందగింప చేయటానికే కాదు, విశిష్టతమమైన పనితనముతో అదనపు మైలేజీనిచ్చి లాభదాయకంగా వుంటుంది.
మీరు మాకు ఇచ్చే ప్రతీ టైరూకూడా ట్రెడ్‌ను వృధులుచేసే ఇసుక రేణువులు ఇతర బాహ్య పదార్థాలు లేకుండా జాగ్రత్తగా రెండుసార్లు పరీక్ష చేయబడుతుంది. టివియస్ సంస్థలో మంచి అర్హతలను పొందిన సాంకేతిక నైపుణ్యులు అత్యాధునికమైన మెషినులమీద పనిచేస్తారు. ఇది మీకు తెలుసా? బాగా మన్నటానికి టివియస్ క్యామెల్ బ్యాక్‌ను తమంతట తామే స్వంతంగా తయారుచేసుకుంటారు.
టివియస్ రిట్రెడ్డులు ఇతరవాటికంటే మీరు వెచ్చించే ప్రతీ ఒక్క రూపాయికి అధికంగా మైలేజీనిస్తాయి.
భారతదేశంలో పెద్ద రిట్రెడ్ వ్యాపారస్థులు.
సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
బెంగళూరు-కోయంబత్తూరు-కలమసేరి-మదరాసు-పుదుక్కోట్టై-సేలం-సికిందరాబాదు-తిరునల్వేలి-విజయవాడ.
TVS మీరు టివియస్‌ను విశ్వసించగలరు

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4, R. No. 1138/57

శ్రీవెంకటేశ్వర ఆర్ట్ ఫిలింస్ సమర్పించు
మేరీ మాత
ఈస్ట్‌మన్ కలర్
300 సంవత్సరాలుగా జాతి,మత కులభేదాలు లేకుండా లక్షలాది ప్రజల పూజలందుకుంటున్న దేవత!
తంజావూరుజిల్లాలోని వేలాంకణ్ణి గ్రామంలో సాక్షాత్కరించిన మేరీమాత లీలలు చూడండి!
భారీవర్ణచిత్రం!
లక్ష్మీ ఫిలింస్


అన్నట్లు మీకేదో సంబంధం సైట్ అయిందని విన్నాను
ఆ అమ్మాయి ఎలా వుంటుందండి?
నాకుమాత్రం బ్రహ్మాండంగా నచ్చిందండీ,
అంటే మాకెవరికీ నచ్చదా?
అప్పుడే మీకు నచ్చేదాకా ఎందుకండీ.
అసలు ఆ అమ్మాయి ఎలావుంటుందో చెప్తాను
మీరెవరికీ చెప్పకూడదు
చెప్పను ఒట్టు మీరేచూసి తెలుసుకోండి!
తాసిల్దారుగారి అమ్మాయి
కె.ఎస్.ప్రకాశరావు
సత్యనారాయణ సూర్యనారాయణ
లక్ష్మీకంబైన్స్
లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చర్యలు

గంగూరు స్పిన్నింగ్ కార్మికులపై కేసులను ఖండిస్తూ శ్రీ జోశ్యభట్ల ప్రకటన

హైదరాబాదు, జనవరి 4

కృష్ణా జిల్లా గంగూరులో గల విజయా స్పిన్నింగ్ మిల్లులో పని చేస్తున్న కార్మికుల నాయకులపై కేసులు పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరిని ఎ. పి. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ నేడు ఒక పత్రికా ప్రకటనలో ఖండించారు.

శ్రీ సత్యనారాయణ విడుదల చేసిన పత్రికా ప్రకటన ఇలా వుంది.

డిమాండ్ల మెమోరాండం సమర్పించిన విజయా స్పిన్నింగ్ మిల్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులపై ఒకరి తరువాత ఒకరిపై పగ సాధింపు చర్యలను పూనుకుంటున్న మేనేజ్‌మెంటు వైఖరికి విజయా స్పిన్నింగ్ మిల్లు కార్మికులు నిరసన తెలుపుతున్నారు.

పని నుండి తొలగించిన కార్మికుల కేసులను, రాష్ట్ర ప్రభుత్వం 1970 నవంబరు 11 వ తేదీన లేబర్ కోర్టుకు నివేదించి సమ్మె కొనసాగింపును నిషేధించింది. అప్పుడు యూనియన్ ఆ సభ్యులను సమావేశపరచి సమ్మె విరమణను ఒప్పించింది. కార్మికులు 1970 నవంబరు 18 వ తేదీన పనిలో ప్రవేశించారు.

పారిశ్రామిక వివాద చట్టం రక్షణ కార్మికులకు వున్నప్పటికీ ప్రభుత్వం ఏ ఒక్క కార్మిక నాయకున్నిగూడా యింతవరకు పనిలో చేర్పించ లేకపోయింది. కార్మిక చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించినటువంటి యజమాని, పాలక పార్టీ సభ్యుడైన కాంగ్రెస్ నాయకులు శ్రీ ఉప్పులూరి వీరరామయ్యపై లేబర్ డిపార్టుమెంటు ఏ విధమైన చర్యా తీసుకోలేదు.

ఒక సంవత్సరం తరువాత యిప్పుడు యజమాని ప్రాబల్యానికి లొంగి, 16 మంది కార్మికులపై కేసు పెట్టాలని విజయవాడలోని లేబర్ ఆఫీసరుకు ప్రభుత్వం అధికారం యిచ్చింది. ఈ 16 మంది, యూనియన్ నాయకులు, ఉద్యోగంలో లేనటువంటి వారిపై అక్రమంగా సమ్మె చేస్తున్నారని ఈ కేసులు పెట్టబడుతున్నాయి.

ఈ యూనియన్ అధ్యక్షులూ, ఎ. పి. టి. యు. సి. అధ్యక్షులైన శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణపైకూడా తొలుత దావా కేసు పెట్టదలచుకున్నారు. కాని "నేరస్థుల" జాబితానుండి అధ్యక్షుని పేరును ప్రభుత్వం తొలగించింది.

చట్టంలో కొన్ని నిబంధనలను యజమానితో అమలు చేయించలేని, వాటిని ఉల్లంఘించిన యజమానిపై చర్య తీసుకోలేని రాష్ట్ర కార్మికశాఖ యజమానులకు బంటుగా తయారై ఉల్లంఘనల పేరుతో కార్మిక నాయకులపై కేసులు పెట్టడం ప్రారంభించింది.

ఇది ఆంధ్రప్రదేశ్‌లో గల అతి దురదృష్టకరమైన పరిస్థితి.

కార్మిక వ్యతిరేక ప్రభుత్వ వైఖరికీ, లేబర్ డిపార్టుమెంటు వైఖరికీ నిరసన తెలపాల్సిందిగా ప్రజాస్వామిక వాదులు గల ప్రజలను, అన్ని కార్మిక సంఘాలను నేను కోరుతున్నాను.

గమనిక

1-1-72 వ తేది నుండి తుని గ్రామములో విశాలాంధ్ర పత్రికను, తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ డి. వి. గోపాలంగారిని ఏజంటుగా నియమించడమైనది.

మేనేజరు,
విశాలాంధ్ర.

పాపులర్ షా మార్టు [డ్రా ఫలితాలు]

హెడ్డాఫీసు: విజయవాడ-3

ది 16-8-71 వ తేదీ నుండి 30-11-71 వరకు మేము మా బ్రాంచీలయందు నిర్వహించిన లాటరీ స్కీము తాలూకు డ్రా ది 2-1-72 వ తేదీన శ్రీ టి.వి.ఎస్. చలపతిరావు ఎం.ఎల్.ఏ, తదితర ప్రముఖుల సమక్షములో తీయబడినది. ఈ క్రింది నెంబర్ల వారికిబహుమతులు ప్రకటించబడినవి.

1 వ బహుమతి
బంగారు నెక్లెస్ లేక రేడియోగ్రాం

3147	కర్నూలు

2 వ బహుమతి
జతబంగారుగాజులులేక రేడియో

8090	చిత్తూరు
25228	గుంటూరు-2
1607	అనంతపూర్
40941	తణుకు
81049	తిరుపతి

3 వ బహుమతి
వాచి లేక కుక్కర్

60842	గాంధీనగర్ (విజయవాడ-3)
85734	అరండల్ పేట (గుంటూరు-2)
45787	అమలాపురం
46530	రాజమండ్రి
62522	కర్నూలు
23521	గుంటూరు-2
18637	రేపల్లె
76526	ఏలూరు
40569	తణుకు
87755	వరంగల్

4 వ బహుమతి
ఫోల్డింగ్‌కుర్చీ లేక స్టీల్ టీసెట్

63154	తెనాలి
61150	తిరుపతి
27427	హనుమకొండ
76605	మచిలీపట్నం
75216	అమలాపురం
2595	కర్నూలు
15149	నరసరావుపేట
5093	నంద్యాల
39990	తణుకు
17543	చీరాల
59509	కడప
21650	గుంటూరు-1
67078	కావలి
22784	గుంటూరు-1
40904	తణుకు
3474	కర్నూలు
53129	విజయనగరం
31929	శివాలయం (విజయవాడ-1)
70388	కాకినాడ
69621	బాపట్ల
13806	నెల్లూరు
30703	గాంధీనగర్ (విజయవాడ-3)
58867	బందరు
26931	వరంగల్
512	అనంతపూర్

5 వ బహుమతి
టాయిలెట్ బాక్సు లేక జిప్‌బ్యాగ్

40823	తణుకు
73120	తిరుపతి
68460	మచిలీపట్నం
56206	శ్రీకాకుళం
85639	గుంటూరు-2
69081	గుంటూరు-2
59275	నెల్లూరు
48359	ఆర్.సి.పురం
63215	తెనాలి
21498	తెనాలి
2414	కర్నూలు
61697	తిరుపతి
33798	ఏలూరురోడ్ (విజయవాడ-2)
32427	శివాలయం (విజయవాడ-1)
61349	గాంధీనగర్ (విజయవాడ-3)
50232	కాకినాడ
73239	తిరుపతి
13902	నెల్లూరు
43387	నరసాపూర్
29890	హైదరాబాద్
85781	గుంటూరు-2
81315	తిరుపతి
1747	అనంతపూర్
16519	ఒంగోలు
72823	మచిలీపట్నం
66286	భీమవరం
84996	భీమవరం
5988	కడప
38829	తాడేపల్లిగూడెం
9695	తిరుపతి
72075	కడప
73353	తిరుపతి
38645	తాడేపల్లిగూడెం
54433	విజయనగరం
36081	గుడివాడ
65848	అనంతపూర్
31748	శివాలయం (విజయవాడ-1)
49940	కాకినాడ
36043	గుడివాడ
51562	మచిలీపట్నం
3145	కర్నూలు
49634	కాకినాడ
79872	తెనాలి
79049	భీమవరం
72291	కడప
13031	నెల్లూరు
85254	హనుమకొండ
85760	గుంటూరు-2
30317	గాంధీనగర్ (విజయవాడ-3)
6872	కడప

6 వ బహుమతి
పి.వి.సి. బకెట్ లేక కాన్వెంట్ బాక్సు

5976	కడప
20011	తెనాలి
4995	భీమవరం
69246	గుంటూరు-2
83813	కడప
4171	నంద్యాల
51614	మచిలీపట్టణం
35422	గుడివాడ
4910	నంద్యాల
30838	గాంధీనగరం (విజయవాడ-3)
44818	అమలాపురం
28600	కరీంనగర్
65062	అనంతపురం
75595	నంద్యాల
53555	విజయనగరం
28588	కరీంనగర్
49079	కాకినాడ
684[illegible]	వైజాగ్
59790	కడప
80456	తెనాలి
65354	అనంతపురం
80614	తెనాలి
5284	నంద్యాల
46231	రాజమండ్రి
4840	నంద్యాల
18738	రేపల్లె
65236	అనంతపురం
17872	చీరాల
81866	వైజాగ్
72907	మచిలీపట్టణం
71780	కడప
89533	నంద్యాల
72466	కడప
29676	హైదరాబాద్
75474	అమలాపురం
59630	కడప
49161	కాకినాడ
81230	తిరుపతి
3773	కర్నూలు
83740	కడప
78300	ప్రొద్దుటూరు
44604	అమలాపురం
1710	అనంతపురం
78980	భీమవరం
23744	గుంటూరు-2
66089	భీమవరం
40523	తణుకు
11243	గూడూరు
22251	గుంటూరు-1
38660	తాడేపల్లిగూడెం
70060	కాకినాడ
63304	తెనాలి
51137	తుని
23661	గుంటూరు-2
81956	వైజాగ్
62846	కర్నూలు
38947	తాడేపల్లిగూడెం
36177	గుడివాడ
63667	తెనాలి
64101	వరంగల్
67297	కావలి
53711	విజయనగరం
75707	నంద్యాల
65227	అనంతపురం
70535	కాకినాడ
2566	కర్నూలు
5185	నంద్యాల
46945	రాజమండ్రి
34654	మచిలీపట్నం
20286	తెనాలి
15740	బాపట్ల
10547	గూడూరు
48657	కాకినాడ
45002	అమలాపురం
58530	మచిలీపట్నం
61541	తిరుపతి
24177	గుంటూరు-2
38822	తాడేపల్లిగూడెం
62462	కర్నూలు
8154	చిత్తూరు
70872	కాకినాడ
31233	గాంధీనగరం (విజయవాడ-3)
69239	గుంటూరు-2
4279	నంద్యాల
47838	ఆర్.సి.పురం
2278	కర్నూలు
17895	చీరాల
24201	గుంటూరు-2
70596	కాకినాడ
35964	గుడివాడ
62692	కర్నూలు
65963	అనంతపురం
81579	హైదరాబాద్
54531	విజయనగరం
44579	అమలాపురం
10982	గూడూరు
69273	గుంటూరు-2
72820	మచిలీపట్నం
42565	భీమవరం
567	అనంతపురం

బహుమతి పొందిన నెంబరు కలిగినవారు ది 15-1-72 వ తేదీలోపుగ ప్రకటించిన రెండు బహుమతులలో యేది కావలెనో తెలియజేస్తూ మా హెడ్డాఫీసుకు వారి చిరునామా వివరాలు తెలియజేయగోర్తాం. ది 23-1-72 న విజయవాడ మా హెడ్డాఫీసులో బహుమతి ప్రదానం జరపబడుతుంది. కూపన్లు తీసుకొని రాగోర్తాం. బహుమతి పొందుటకు ఆఖరు తేది 31-1-72 గమనించ గోర్తాం.


రేపు విడుదల!
ఉదయంఆటలతో
ఈదిగువ కేంద్రములలో

మొదటిరోజు ఉదయపుఆట వసూళ్ళను దేశరక్షణనిధికి విరాళమివ్వబడును

విజయవాడ	–	శ్రీ లక్ష్మీ టాకీస్
గుంటూరు	–	శ్రీ లక్ష్మీ పిక్చర్‌ప్యాలెస్
వైజాగ్	–	ప్రభాత్ టాకీస్
నెల్లూరు	–	న్యూటాకీ పిక్చర్‌ప్యాలెస్
కాకినాడ	–	వెంకటేశ్వర టాకీస్
రాజమండ్రి	–	స్వామీ టాకీస్
విజయనగరం	–	వెంకటేశ్వర టాకీస్
ఏలూరు	–	కేసరీ పిక్చర్‌ప్యాలెస్
బీమవరం	–	మారుతీ టాకీస్
మచిలీపట్టణం	–	మినర్వా టాకీస్
తెనాలి	–	శ్రీ సత్యనారాయణ టాకీస్
గుడివాడ	–	శ్రీ బాలాజీ థియేటర్
శ్రీకాకుళం	–	శ్రీ శ్రీనివాస మహల్
అమలాపురం	–	లీలా మహల్
తణుకు	–	రాయల్ టాకీస్
తాడేపల్లిగూడెం	–	రేలంగి చిత్రమందిర్
ఒంగోలు	–	జయలక్ష్మీ టాకీస్
చీరాల	–	భవానీ థియేటర్
పాలకొల్లు	–	గజలక్ష్మీ ప్యాలెస్
తిరుపతి	–	రామ్‌రాజ్ టాకీస్
కర్నూలు	–	వెరైటీ టాకీస్
బళ్ళారి	–	సంగం థియేటర్
కడప	–	కృష్ణా పిక్చర్‌ప్యాలెస్
అనంతపురం	–	రామచంద్రా టాకీస్
హైద్రాబాదు	–	వెంకటేశ – రీగల్
సికింద్రాబాదు	–	అలంకార్ థియేటర్
ఖమ్మం	–	ప్రభాత్ టాకీస్
వరంగల్	–	లక్ష్మీ టాకీస్
నిజామాబాద్	–	అశోక్ టాకీస్

14-1-72 నుండి

మదనపల్లి	–	మధుసూదన టాకీస్

చలం సమర్పించు శ్రీరమణ చిత్ర వారి
బుల్లెమ్మ బుల్లోడు
దర్శకత్వం: నాగాంజనేయులు
రచన రాజశ్రీ. సంగీతం: సత్యం. కెమెరా ఆర్. మధు. ఎడిటింగ్: అంకిరెడ్డి. ఆర్టు: సోమనాథ్
శ్రీ ఫిలింస్